ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మే 29, 2026 | సంపుటి - 22 | సంచిక 240 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



రెండురోజుల్లో రుతుపవనాల

## ఆగమనం

తెలంగాణకు చల్లని కబురు

**హైదరాబాద్, నినాదం:** తీవ్రమైన ఎండలు, ఉక్క పోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఓ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ రెండు రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశించనున్నాయని వెల్లడించింది.

2



## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోడీ సమీక్ష

**న్యూఢిల్లీ, నినాదం:** అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్`బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు.

2



జడ్చర్ల వద్ద అర్ధరాత్రి

## రెండు బస్సుల ఢీ

- ప్రమాదంలో ఒకరు మృతి
- 14మందికి గాయాలు

ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో

## నీట్ టెస్ట్

పకడ్బందీ చర్యలకు దిగిన కేంద్రం

ఈసారి నీట్ రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఢిల్లీలోని తన నివాసంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.



▸▸ వివరాలు 2లో..

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

- నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం
- మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి

**హైదరాబాద్,మే28(నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులే టి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు





పశ్చిమాసియాలో

## సడలని ఉద్రిక్తతలు

6 వివరాలు

అమెరికా దాడులకు ప్రతీకార దాడులు

**టెహ్రాన్, నినాదం:** పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు శాంతి ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే.. అమెరికా`ఇరాన్ మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. హర్మూజ్ సమీపంలో అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది.



ఉక్రెయిన్‌తో ఎడతెగని

## రష్యా యుద్ధం



6 వివరాలు

- భారీగా సైనిక సంపదను కోల్పోయిన రష్యా
- 5లక్షల మంది సైన్యం మరణించినట్లు వార్తలు

**మాస్కో, నినాదం:** రష్యా–ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు కనిపిస్తోంది. ఈ పోరులో 5 లక్షల మంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనావేశాయి.

## నాలుగు రాష్ట్రాలకు బిజెపి అధ్యక్షుల నియామకం

పంజాబ్, హరియాణా, ఢిల్లీ, త్రిపుర స్టేట్స్‌కు కొత్త ప్రెసిడెంట్స్



**న్యూఢిల్లీ,మే28(నినాదం):** భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది. ఈ మేరకు గురువారం పంజాబ్, హరియాణా, ఢిల్లీ, త్రిపుర రాష్ట్ర విభాగాలకు కొత్త అధ్యక్షులను నియమిస్తూ వివరాలు వెల్లడించింది. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రాను నియమించింది.

2



# సిద్ధరామయ్య రాజీనామా

- ఎట్టకేలకు కర్నాటక సీఎం రిజిగ్నేషన్
- గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత
- అధిష్ఠానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన
- జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి

2

ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు.





- మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు
- తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత
- ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక

తెలుగు జాతి గర్వించదగ్గ

# మహానేత ఎన్టీఆర్

కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే

- విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

**హైదరాబాద్,మే28(నినాదం):**

హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ

▸▸తరువాయి2లో..

ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు

## కట్టుబడండి

- డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది
- పొంగులేటి సవాల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్

**హైదరాబాద్,మే28(నినాదం):**

సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆరఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు.



▸▸తరువాయి2లో..

## జూన్-2ను ఆర్టీసీ విలీనం డేగా ప్రకటించాలి

- ఎంపిలను కలిసి విన్నవించిన జెఎసి నేతలు
- ఆర్టీసీ విలీనంపై స్పష్టత కోరుతూ
- 1న ఇందిరాపార్క్ వద్ద దీక్ష
- తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రకటన



**హైదరాబాద్,మే28(నినాదం):**

ఆర్టీసీ ఎన్నికల కంటే ముందుగానే జూన్ 2న విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రభుత్వం ప్రకటించాలని టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ముఖ్యమంత్రి రాజకీయ ప్రధాన సలహాదారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి, ఎంపీ రఘురామ్‌రెడ్డిని జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి ఇటీవల ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు

▸▸తరువాయి2లో..



## చివరిగింజ వరకూ ధాన్యం కొంటాం

- పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- వర్షాలకు తడిసిన ధాన్యం మద్దతు ధరతోనే కొనుగోలు
- మేలోగా సేకరణ పూర్తి చేయాలి
- ఇసుక రవాణా వాహనాలను ధాన్యం కోసం వినియోగించాలి
- డిఫాల్ట్ రైస్ మిల్లులు బకాయిలు చెల్లిస్తే ధాన్యం కేటాయింపు
- అధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రులు

5 వివరాలు



# తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్

పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు.సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు.కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్ , బీఆరఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు.జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు.

## రెండు రోజుల్లో రుతుపవనాల ఆగమనం

ఈ రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడటమే కాకుండా, రాగల మండు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా విస్తరించడానికి ముందు రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. అందువల్ల రుతుపవనాలు పూర్తిగా ప్రవేశించే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండ తీవ్రత దృష్ట్యా మధ్యాహ్నం వేళల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో నీట్ టెస్ట్

**న్యూఢిల్లీ,మే28(నినాదం):**

నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాంతో మే 3న జరిగిన ప్రవేశపరీక్ష రద్దు కావడంతో.. జూన్ 21 రీటెస్ట్ నిర్వహించేందుకు కేంద్ర విద్యాశాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఈసారి నీట్ రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దిల్లీలోని తన నివాసంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీట్ రీటెస్ట్ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తాజాగా జరిగిన సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, పీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేపర్ తయారు చేయడం, ప్రింటింగ్, ట్రాన్స్‌పోర్టేషన్, పరీక్షా కేంద్రాలకు చేర్చడం వంటి ప్రతి ప్రక్రియను ప్రధాన మంత్రి కార్యాలయం పర్యవేక్షించనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ పరీక్షకు సంబంధించి ప్రతీ అప్‌డేట్‌ను మోదీ తెలుసుకుంటున్నారని పేర్కొన్నాయి. ఈ రీటెస్ట్‌కు దేశవ్యాప్తంగా 23 లక్షల మంది హాజరుకానున్నారు.

## పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం

కెన్`బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్` అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

## నాలుగు రాష్ట్రాలకు బిజెపి అధ్యక్షుల నియామకం

పంజాబ్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు కేవల్ సింగ్ ధిల్లాన్ పేరును ప్రకటించింది. హరియాణా అధ్యక్షురాలిగా అర్చనా గుప్తాను, త్రిపుర బీజేపీ అధ్యక్షుడిగా అభిషేక్ దేబ్‌రాయ్‌ను నియమించింది. తొలిసారి ఎంపీ అయిన హర్ష్ మల్హోత్రాకి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర మంత్రి పదవి ఇచ్చింది. ప్రస్తుతం ఆయన కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. తూర్పు ఢిల్లీ నియోజకవర్గానికి హర్ష్ మల్హోత్రా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దేశ రాజధానిలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింతగా బలోపేతం చేసేందుకు మల్హోత్రాను అధ్యక్షుడిగా ప్రకటించారు.



# కర్నాటక సీఎం సిద్ధరామయ్య రాజీనామా

**బెంగళూరు,మే28(నినాదం):**

కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్ధరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య విడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు.



ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీ ల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య దిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

## సిద్ధరామయ్యకు డికె పాదాభివందనం

**బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో ఘటన**

కర్నాటక కాంగ్రెస్‌లో మార్పు అనివార్యమయ్యింది. సిద్ధరామయ్య తన సీఎం పదవి నుంచి తప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో బెంగుళూరులో ఆసక్తికర ఘటన చోటుచేసుకున్నది. సీఎం సిద్ధరామయ్యను ఆలింగనం చేసుకున్న డిప్యూటీ సీఎం శివకుమార్ ఆ తర్వాత పాదాభివందనం చేశారు. సిద్ధరామయ్య కాళ్లను మొక్కి డీకే శివ.. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. బ్రేక్‌ఫాస్ట్ విటింగ్ సమయంలో ఈ ఘటన జరిగింది. గురువారం రాష్ట్ర గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లాట్ అపాయింట్‌మెంట్ సిద్ధరామయ్య తీసుకున్నారు. ఉదయం తన క్యాబినెట్ మిత్రులకు సీఎం సిద్ధరామయ్య అల్పాహార విందు ఏర్పాటు చేశారు. తన అధికార నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో పాటు ఆయన క్యాబినెట్ మిత్రులు కూడా బ్రేక్‌ఫాస్ట్ వి టింగ్‌కు హాజరయ్యారు. శివకుమార్‌ను సీఎం సిద్ధరామయ్య హత్తుకున్న ఫోటోను సీఎంవో ఆఫీసు రిలీజ్ చేసింది. ఇక తర్వాత సిద్ధరామయ్య పాదాలను శివకుమార్ తాకారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే సీఎం సిద్ధరామయ్య తన పదవి నుంచి తప్పుకున్నారు.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

**కేంద్రానికి సిఫార్సు చేసిన కొలీజియం**

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.



# హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తూ కాదు

**హర్మూజ్ జలసంధి ఎవరి సొత్తు కాదు**

**చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం**

**అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి**

**ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు**

**ప్రపంచ భద్రత కోసం ప్రయత్నిస్తున్నాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు**

మాస్కో :

ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. హర్మూజ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోందని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేపట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్నికలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, కానీ ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదన్నారు. "ఇప్పటివరకు మేము సంతృప్తిగా లేం. కానీ చివరికి అవుతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం అంతర్జాతీయ జల మార్గమని, దీనిని ఏ దేశం నియంత్రించలేదని అన్నారు. "హర్మూజ్ అందరికీ తెరిచి ఉంటుంది. మేము పర్యవేక్షిస్తాం కానీ దానిపై ఎవరికీ పూర్తి నియంత్రణ ఉండదు" అని తెలిపారు. ఇదే అంశం ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో భాగమని వెల్లడించారు. అంతేకాదు ఒమన్‌కు కూడా ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ చర్చల్లో ఒమన్ జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. "ప్రపంచంలోని మిగతా దేశాల్లాగే ఒమన్ కూడా ప్రవర్తించాలి. లేకపోతే మేం చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉంటే, ఇరాన్ ప్రభుత్వ మీడియా ఓ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక అవగాహన ఒప్పందం కుదిరిందని, యుద్ధ పరిస్థితులను తగ్గించే దిశగా రెండు దేశాలు ముందడుగు వేసాయని పేర్కొంది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, గల్ఫ్ ప్రాంతం నుంచి సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని కథనంలో పేర్కొన్నారు. అలాగే హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు 30 రోజుల్లో సాధారణ స్థితికి చేరుకుంటాయని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకల పర్యవేక్షణను ఇరాన్, ఒమన్ సమన్వయంతో నిర్వహిస్తాయని కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను అమెరికా వైట్ హౌస్ పూర్తిగా ఖండించింది. "ఇరాన్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా ప్రచారం చేస్తున్న కథనాలు పూర్తిగా అబద్ధాలు. వారు విడుదల చేశామంటున్న అవగాహన ఒప్పందం పూర్తిగా కల్పితం అని వైట్ హౌస్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇరాన్ మీడియా కథనాలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేసింది. మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ అంశంపై స్పందించారు. అమెరికా ఇప్పటికీ దౌత్య మార్గానికే ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. "దౌత్య చర్చలే ఎప్పుడూ మొదటి ఎంపిక. ఒప్పందం కుదిరే అవకాశం ఉంటే మేము సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. ఇటీవల కొన్ని చర్చల్లో పురోగతి కనిపించిందని, రాబోయే గంటలు, రోజుల్లో పరిస్థితి మరింత స్పష్టమవుతుందని తెలిపారు. అయితే చర్చలు విఫలమైతే అమెరికాకు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయని రూబియో హెచ్చరించారు. అమెరికా భద్రతా ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అయినప్పటికీ యుద్ధం కంటే చర్చల ద్వారానే పరిష్కారం కోరుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలక మార్గంగా ఉంది. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచ దేశాలకు వెళ్లే భారీ స్థాయి ముడి చమురు, సహజ వాయువు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగితే అంతర్జాతీయ చమురు ధరలపై తక్షణ ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్, అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత అస్థిరతకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు చర్చలు, మరోవైపు సైనిక హెచ్చరికలు కొనసాగుతుండటంతో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



## జడ్చర్ల వద్ద అర్ధరాత్రి రెండు బస్సుల ఢీ

**మహబూబ్‌నగర్, నినాదం:**

మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సును.. బెంగళూరు వైపు వెళ్తున్న మరో ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో 14 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తిని తిరుపతి రిటైర్డ్ డీఎస్పీ సాంబశివారెడ్డి కుమారుడు అశోక్ రెడ్డిగా గుర్తించారు. అశోక్‌రెడ్డి మృతి వార్తతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ప్రమాదానికి అధిక వేగం, డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదం కారణంగా కాసేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా, పోలీసులు వాహనాలను మళ్లించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇటీవల జాతీయ రహదారులపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రయాణికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో డ్రైవర్లు అలసట, అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ఇలాంటి ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రయాణ భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రా న్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? వి రెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీ ల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## జూన్2ను ఆర్టీసీ విలీనం డేగా ప్రకటించాలి

జరిగిన తరువాతనే విలీనం ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం తగిన నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎండీ మౌలానా, కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, యాదగిరి, బాబు, బుద్ధ విశాల్, రవికిరణ్ పాల్గొన్నారు.ఇదిలావుంటే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లుగా అపాయింటెడ్ డే ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జూన్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సాయూహిక దీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. యూనియన్ ఎన్నికలకు ముందుగా ఉద్యోగుల ప్రక్రియ పూర్తి చేయాలని.. 2026 మే 1 నుంచి అపాయింటెడ్ డే ప్రకటించాలని టీజేఎంయూ నాయకులు డిమాండ్ చేశారు. అపాయింటెడ్ డే కంటే ముందుగా యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రకటించడంతో ఉద్యోగుల్లో అయోమయం నెలకొందని వారు అభిప్రాయపడ్డారు. జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇందిరాపార్క్ వద్ద దీక్ష నిర్వహించనున్నట్లు టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్రకార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తెలిపారు. ప్రభుత్వంలో విలీనం కోరుకునే ఉద్యోగులంతా యూనియన్లకు అతీతంగా ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య కూడా మద్దతు ప్రకటించింది. యాజమాన్యం వద్ద పరిష్కారం కావాల్సిన 29 సమస్యలపై చర్చలు కొనసాగుతున్న సమయంలో ఎన్నికలకు వెళ్లడం వల్ల కార్మికులు నష్టపోతారని కార్మిక సమాఖ్య నాయకులు కె.రాజిరెడ్డి తెలిపారు. విలీనం అనంతరం యూనియన్లు కొనసాగితే ఎన్నికల అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. విలీనానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించే కమిటీలో ప్రతి యూనియన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అపాయింటెడ్ డే ప్రకటించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

## త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

**కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీం నోటీసులు**

న్యూఢిల్లీ : ఎన్‌సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎసఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎసఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎసఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026–27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎసఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

## క్వారంటైన్ నిబంధనల్లో లోపాలు!?

**భారత మామిడిపై జపాన్ నిషేధం**

న్యూఢిల్లీ, నినాదం:

భారత మామిడి ఎగుమతిదారులకు జపాన్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ సీజన్‌కుగాను భారత మామిడి పండ్ల దిగుమతులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లోని క్రిమిసంహారక కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవని జపాన్ తనిఖీ బృందం గుర్తించడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిణామంతో మామిడి ఎగుమతిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని రెహ్మాన్‌పూర్‌లో ఉన్న ఒక ప్లాంట్‌లో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ (వీహెచ్ టీ) ప్రక్రియలో లోపాలు ఉన్నట్లు జపాన్ అధికారులు గుర్తించారు. పండ్లను తెగుళ్లు, కీటకాల నుంచి రక్షించడానికి ఈ ప్రక్రియ చాలా కీలకం.

నందికంటి శ్రీధర్‌కు శుభాకాంక్షలు

# తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**మల్కాజిగిరి, మే28 (నినాదం) :** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం మల్కాజిగిరి అసెంబ్లీ నియోజవర్గం, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గా రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీ నందికంటి శ్రీధర్ ని బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నియమించిన సందర్భంగా గురువారం వినాయక నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నందికంటి శ్రీధర్ ను తన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కె రాములు, గుత్తి రామచందర్, విట్టల్, ఎంఆర్ శ్రీనివాస్ యాదవ్, జీవన్, సురేష్ యాదవ్, నవనీత, ఉదయ బాబు, వేణు, సతీష్, సాయి ముదిరాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**SMFG Grihashakti** Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి-400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లి రోడ్, పోరూర్, చెన్నై-600116, టీఎన్.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన** [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు, రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | Lan : 613039211284090<br>1) చంద్రకళ చెరుకు<br>2) మీనా అశోక్ చెరుకు | తెలంగాణ-503003, నిజామాబాద్ జిల్లా, మాక్లూర్ మండలం, మాణిక్‌భండార్ గ్రామం వద్ద సర్వే నెం.657లో శ్రీ వెంకటేశ్వర అపార్ట్‌మెంట్స్‌లోని 1వ అంతస్తులో గల ఫ్లాట్ నెం.102, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో జి.పి. ఇం.నెం.1-121/1/2. | 13.02.2026,<br>10.02.2026 నాటికి<br>రూ.10,22,489.55 (రూపాయలు పది లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది మరియు పైసలు యాభై ఐదు మాత్రమే) | 26.05.2026 |

సం/-
అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ప్రదేశం: నిజామాబాద్, తెలంగాణ
తేది : 26.05.2026

# నకిలీ జీవోలు సృష్టించిన నిందితుల ఇళ్లల్లో సోదాలు

కోర్టు సెర్చ్ వారెంట్‌తో రంగంలోకి దిగిన పోలీసులు

గండిపేట తహసీల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు





**రాజేంద్రనగర్, మే 28 (నినాదం):** సర్వే నెంబర్ 18 పరిధిలోని ప్రభుత్వ భూమికి సంబంధించి నకిలీ జీవోలు సృష్టించిన కేసులో నిందితుల ఇళ్లల్లో నార్సింగి పోలీసులు గురువారం విస్తృత సోదాలు నిర్వహించారు. కోర్టు నుంచి ముందస్తుగా సెర్చ్ వారెంట్ పొందిన పోలీసులు.. నిందితులు వేణుగోపాల్ గౌడ్, రాజేష్ గౌడ్, బాలస్వామి గౌడ్ నివాసాల్లో తనిఖీలు చేపట్టారు. సదరు నిందితులు ప్రభుత్వానికి చెందిన విలువైన భూమిని దక్కించుకునేందుకు నకిలీ జీవోలను సృష్టించారు. ప్రభుత్వం ఆ భూమిని తమకే కేటాయించిందంటూ ఆ నకిలీ పత్రాలతో ఏకంగా హైకోర్టును ఆశ్రయించి కేసు దాఖలు చేశారు. అయితే, విచారణలో ఆ జీవోలు నకిలీవని తేలడంతో హైకోర్టు లో వేసిన కేసును కొట్టివేసింది ప్రభుత్వ పత్రాలను ఫోర్జరీ చేసి, నకిలీ జీవోలతో కోర్టును సైతం బురిడీ కొట్టించేందుకు ప్రయత్నించిన ఈ ముఠాపై గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, నార్సింగి పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే గురువారం కోర్టు సెర్చ్ వారెంట్‌తో నిందితుల ఇళ్లపై దాడులు నిర్వహించి, కీలక పత్రాల కోసం సోదాలు జరిపారు. ఈ కేసు గురించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## నూతన ఓపిడి బ్లాక్, సీఆర్ఆర్‌టీ మిషన్, డయాలసిస్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, మే 28 (నినాదం) :** మల్కాజిగిరి లోని ఎల్ కె హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపిడి బ్లాక్, సీఆర్ఆర్‌టీ మిషన్, డయాలసిస్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్న నిర్వాహకులు జలంధర్ రెడ్డి ని అభినందించారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, గౌస్, ఇమ్రాన్, వంశీ ముదిరాజ్, సురేష్, అరుణ్ రావు, వంశీ, కృష్ణ, ఉపేందర్, సతీష్, నర్సింగ్ రావు, మణిరత్నం, సాయి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భావితరాలకు ఆదర్శం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, మే 28 (నినాదం):** ప్రజా సేవలోనూ, సినీ రంగంలోనూ ఎన్టీఆర్ చూపిన మార్గం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఎల్బీ నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం భారతరత్న నందమూరి తారకరామా రావు 103వ జయంతి సందర్భంగా ఎల్ బినగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం పనామా వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, ప్రముఖ నటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ప్రజా సేవలోనూ, సినీ రంగంలోనూ ఎన్టీఆర్ చూపిన మార్గం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలు డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# స్థానికంగా ఉండడు.. ప్రజల కష్టాలు పట్టించుకోడు

ఎమ్మెల్యే సంజయ్ తీరుపై కాంగ్రెస్ పార్టీ
రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఫైర్







**కోరుట్ల, మే 28(నినాదం):** గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను మెట్ పల్లి లో నివాసం ఉంటానని ప్రజలకు నమ్మబలికి ఓట్లు దండుకొని ఎమ్మెల్యేగా గెలిపించిన జనానికి కనిపించని స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పచ్చి అబద్దాలకోరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఫైర్ అయ్యారు. గురువారం పవిత్ర బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుట్ల, మెట్ పల్లి పట్టణంలోని ఐబి రహదారి ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ గొప్పగా భావిస్తారని, ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారని ఇలాంటి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఎక్కడ కనపడడని.. ముస్లిం సోదరులను పలకరించిన పాపాన కూడా పోడని అన్నారు. ముస్లిం సోదరుల ఓట్లతో గెలుపొంది నేడు వారికి ముఖం కూడా చూపించకుండా నియోజక వర్గంలోనే లేకుండా ఎక్కడెక్క డో నివాసం ఉంటున్నాడని అన్నారు. వేసవికాలం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల నియోజకవర్గంలో ఈత వనాలు, తాటివనాలు అగ్నికి ఆహుతి అవుతున్నాయని దీనివల్ల గీత వృత్తి పై ఆధార పడిన గౌడ సోదరులు తమ ఉపాధిని కోల్పోతున్నారని ఈ సమయంలో స్థానికంగా ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని గౌడన్నలకు ధైర్యం చెప్పాల్సిన బాధ్యత ఉన్న స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో లేకుండా అసలు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నాడో కూడా ప్రజలకు సమాచారం లేకుండా ఉన్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసమే కాదు ప్రజల కష్టసుఖాల్లో కూడా పాలుపంచుకోవాలని కృష్ణారావు అన్నారు. కేవలం ఓట్లు తప్ప ప్రజలతో అవసరం లేనివిధంగా ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టించుకోని ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని కృష్ణారావు అన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, మెట్టుపల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, వార్డ్ కౌన్సిలర్లు మేడిపల్లి శిరీష, సోగ్రబి, శేఖర్ రెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, వాసీదు సంఘ లింగం, చిట్యాల లక్ష్మీనారాయణ, తెద్దు విజయ్, ఏ ఆర్ అక్బర్, బలిజ శివ, ఎతిరాజం నర్సయ్య, షహీద్ మహ్మద్, షేక్ సదుల వెంకటస్వామి, బన్న రాజేష్ నసీర్ మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రైసుద్దీన్, కౌన్సిలర్లు బత్తుల భరత్, రమేష్, మహేష్, అజయ్, అజీం, మీసేవ నరేష్, ముస్లిం సోదరులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వలు వెంటనే గోదాములకు తరలించాలి

రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి:

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ ప్రతినిధి, మే 28 (నినాదం):** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను గడువులోగా పూర్తి చేసి, నిల్వలను వెంటనే గోదాములకు తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగు తున్న ధాన్యం కొనుగోలు తీరును, నిల్వల పరిస్థితిని, రికార్డులను పరిశీలించారు. ఇప్పటివ ఒరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, ఇంకా ఎంత కొనుగోలు చేయాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేపడతామని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యపు సంచులను ఎప్పటికప్పుడు గోదాములకు, రైస్ మిల్లులకు తరలించేందుకు తగినన్ని లారీలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లారీల కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. రైస్ మిల్లుల సామర్థ్యం, ఇప్పటివరకు దిగుమతి అయిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే వాహనాలు నిలిచిపోకుండా వెంట వెంటనే అన్‌లోడింగ్ పూర్తి చేసి తిరిగి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అవసరమైతే అదనపు హమాలీలను నియమించుకోవాలని మిల్లుల నిర్వాహకులకు తెలిపారు. అలాగే మిల్లుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, మొక్కజొన్న, జొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేసి గడువులోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ధాన్యం నిల్వలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గడువులోగా నిల్వలను గోదాములకు తరలించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ధాన్యం మెట్రిక్ టన్నుల వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పెంచికల్‌పాడు గ్రామంలో ఐదెకరాల ప్రభుత్వ స్థలం ఉందని గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ తెలియజేయడంతో అక్కడ గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, కుంటాల తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో అల్లాడి వనజ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**UNITY Small Finance Bank**

**UNITY SMALL FINANCE BANK LIMITED**
5వ అంతస్తు, టవర్ 1, సీవుడ్స్ గ్రాండ్ సెంట్రల్, Sec-40, సీవుడ్స్, సీవుడ్స్ దారావే రైల్వే స్టేషన్ పైన, నవీ ముంబై - 400 706

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1) క్రింద)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** (ఇకమీదట యుఎస్‌ఎఫ్‌బిఎల్‌గా రెఫర్‌చేయబడును) దాని నమోదిత కార్యాలయం: 5వ అంతస్తు, టవర్ 1, సీవుడ్స్ గ్రాండ్ సెంట్రల్, Sec-40, సీవుడ్స్, సీవుడ్స్ దారావే రైల్వే స్టేషన్ పైన, నవీ ముంబై - 400706 యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు జారీచేసి క్రింద తెలిపిన రుణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు మరియు చిరునామాలు)ను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన దిగువ తెలిపిన మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను కోరడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) పేరు | స్థిరాస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.(లు): USFBHYDLOAN000005010123<br>1. అలీజా కిరాణ అండ్ జనరల్ స్టోర్ (రుణగ్రహీత) ప్రతినిధిగా ఖతీజా బేగం<br>2. ఖతీజా బేగం (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. మొహమ్మద్ రామ్‌జానాలి (సహ-రుణగ్రహీత)<br>క్ర.సం. 1 కొరకు చిరునామా : 5-54/1, మర్పల్లి గ్రామం, మర్పల్లి మండలం, వికారాబాద్, మెదక్, తెలంగాణ, 502291 మరియు సర్వే నెం. 536 గల ఇల్లు, మర్పల్లి గ్రామం & మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 501202. క్ర.సం. 2 కొరకు చిరునామా: ఇ.నెం. 5-84, మర్పల్లి గ్రామం, వికారాబాద్, టెంపుల్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 501202. క్ర.సం. 3 కొరకు చిరునామా : ఇ.నెం. 5-84, మర్పల్లె గ్రామం, వికారాబాద్, టెంపుల్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 501202 | తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, మర్పల్లి మండలం, మర్పల్లి గ్రామంలో గల సర్వే నెం. 536లోని 180 చ.గ.లు లేదా 150.50 చ.మీ.ల విస్తీర్ణము గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన నివాస ఇల్లు యావత్తు. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: కుమార్ ఖాళీస్థలం, పడమర: రోడ్, ఉత్తరం: పబ్బా లక్ష్మీ ఖాళీ స్థలం, దక్షిణం: తిరుపతి ఖాళీ స్థలం. | 08.08.2025<br>07.08.2025 నాటికి రూ. 17,12,298.04 (రూపాయలు పదిహేడు లక్షల పన్నెండు వేల రెండు వందల తొంభై ఎనిమిది మరియు పైసలు నాలుగు మాత్రమే) | 26.05.2026 |
| 2 | రుణ ఖాతా నెం.(లు): USFBWARLOAN000005013666<br>1. కెఆర్ కమ్యూనికేషన్స్ (రుణగ్రహీత) ప్రతినిధిగా యాలాల రమేష్<br>2. యాలాల రమేష్ (సహ-రుణగ్రహీత)<br>3. యాలాల శ్రీదేవి (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>క్ర.సం. 1 కొరకు చిరునామా : ఇ.నెం. 8-84/2, గుండ్లపల్లి, గన్నేరువరం మండలం, కరీంనగర్ తెలంగాణ 505530. మరియు ఇ.నెం. 11-1, సర్వే నెం. 824ఇ/ బి, చీమలకుంటపల్లి గ్రామ పంచాయతీ, గునుకుల కొండాపూర్ రెవెన్యూ గ్రామం, గన్నేరువరం మండలం, కరీంనగర్ తెలంగాణ 505530 క్ర.సం. 2 కొరకు చిరునామా : ఇ.నెం. 5-84, మర్పల్లె గ్రామం, వికారాబాద్, టెంపుల్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 501202. క్ర.సం. 3 కొరకు చిరునామా : ఇ.నెం. 11-1 చీమలకుంటపల్లి, బెజ్జంకి మండలం, కరీంనగర్, బస్టాండ్ దగ్గర కరీంనగర్ తెలంగాణ 505530 | రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్ రిజిస్ట్రార్ కరీంనగర్ రూరల్ (తిమ్మాపూర్) పరిధి లోపల కరీంనగర్ జిల్లా, గన్నేరువరం మండలం, గునుకుల కొండాపూర్ రెవెన్యూ గ్రామం, చీమలకుంటపల్లి గ్రామ పంచాయతీలో గల సర్వే నెం. 824ఇ/బి లలో 242 చ.గ.లు లేదా 202.34 చ.మీ.ల విస్తీర్ణము ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 649.25 చ.అ.ల జిపి ఇ.నెం. 11-1 (పిటిఐఎన్ నెం. 320093400235) గల ఖాళీ స్థలంతో ఆర్‌సిసి రూఫ్ ఇంటి స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: యాలాల వెంకటి వ్యవసాయ భూమి, పడమర: బావండ్ల చంద్రయ్య ఖాళీస్థలం, ఉత్తరం: దాత వ్యవసాయ భూమి, దక్షిణం: సిసి రోడ్డు. | 08.12.2025<br>05.12.2025 నాటికి రూ. 10,18,046.64 (రూపాయలు పది లక్షల పద్దెనిమిది వేల నలభై ఆరు మరియు పైసలు అరవై నాలుగు మాత్రమే) | 25.05.2026 |
| 3 | రుణ ఖాతా నెం.(లు): USFBHYDLOAN000005014872<br>1. విజన్ టెక్నాలజీస్ (రుణగ్రహీత) ప్రతినిధిగా దేవి భిక్షపతి<br>2. దేవి లక్ష్మయ్య (సహ-రుణగ్రహీత & తనఖాదారు)<br>3. దేవి లావణ్య (సహ-రుణగ్రహీత)<br>4. దేవి భిక్షపతి (సహ-రుణగ్రహీత)<br>క్ర.సం. 1 కొరకు చిరునామా : ఇ.నెం. 45-189/1 షిరిడీ నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ, 500047. మరియు ఇ.నెం. 45-189/1, షిరిడీ నగర్, ఉప్పర్‌గూడ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500047. క్ర.సం. 2 కొరకు చిరునామా: ఇ.నెం. 45-189/1 షిరిడీ నగర్, ఉప్పర్‌గూడ దగ్గర, మల్కాజ్‌గిరి, గణేష్ టెంపుల్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ- 500047 | రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మున్సిపాలిటీ మరియు మండలం పరిధిలోపల ఉప్పర్‌గూడలో గల సర్వే నెం.లు 598, 599 & 600 క్రింద 200.00 చ.అ.ల ఎసిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల విస్తీర్ణము ఆవరణ నెం. 45-189 గల నివాస ఆస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: విక్రయదారు కుమారుడు శ్రీ కె. బుచ్చిరాములుకు చెందిన భూమి, పడమర: పోరుగువారి భూమి, ఉత్తరం: రైల్వే భూమి, దక్షిణం: 10'-0" వెడల్పు దారి. | 08.09.2025<br>05.09.2025 నాటికి రూ. 41,45,175.84/- (రూపాయలు నలభై ఒక్క లక్షల నలభై ఐదు వేల నూట డెబ్బై ఐదు మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) | 23.05.2026 |
| 4 | రుణ ఖాతా నెం.(లు): USFBVJWMSME000009115<br>1. వాయ్ శ్రీ రెడీమేడ్ గార్మెంట్స్ (రుణగ్రహీత) ప్రతినిధిగా నవ్య మాచర్ల<br>2. శ్రీనివాస్ శ్రీరాముల (సహ రుణగ్రహీత & తనఖాదారు)<br>3. మాచర్ల నవ్య (సహ-రుణగ్రహీత)<br>క్ర.సం. 1 కొరకు చిరునామా: ఇ.నెం. 1-9-202/29/ 15ఎ, హనుమాన్‌నగర్ కాలనీ, కుషాయిగూడ, కీసర, మేడ్చల్ మల్కాజ్‌గిరి, తెలంగాణ సికింద్రాబాద్ 500062 మరియు ఇ.నెం. 4-5/597, (పిటిఐఎన్ నెం. 1227107994), నాగారం గ్రామం నాగారం మున్సిపాలిటీ, కీసర మండలం, రంగారెడ్డి తెలంగాణ 500083. క్ర.సం. 2 & 3 కొరకు చిరునామా: ప్లాట్ నెం. 145, ఇంద్ర ప్రియదర్శిని డబ్ల్యూ ఎస్ కాలనీ, దమ్మాయిగూడ, నాగారం, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ రంగారెడ్డి-500083 | మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ, నాగారం గ్రామంలో గల గ్రామ కంఠంలో గల 166.66 చ.గ.లు లేదా 139.32 చ.మీ.ల విస్తీర్ణము ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్‌లో 1100 చ.అ.ల ప్లింత్ ఏరియాతో కలిపి ఇ.నెం. 4-5/597 (పిటిఐఎన్ నెం. 1227107994) గల నివాస స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: 20' రోడ్డు, పడమర: 20' రోడ్డు, ఉత్తరం: ఇ.నెం. 4-5/596, దక్షిణం: ఇ.నెం. 4-5/598. | 07.02.2026<br>07.02.2026 నాటికి రూ. 43,44,108.16/- (రూపాయలు నలభై మూడు లక్షల నలభై నాలుగు వేల నూట ఎనిమిది మరియు పైసలు పదహారు మాత్రమే) | 25.05.2026 |

ప్రదేశం: తెలంగాణ
తేది: 29.05.2026

సం/- అధీకృత అధికారి
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 40, ఐ.డి.ఎ, బాలానగర్, హైదరాబాద్-500037, తెలంగాణ. టెలిఫోన్ నెం. 040-23076543.
ఇ-మెయిల్: kilinvestorservices@gmail.com, వెబ్‌సైట్: www.keerthiindustries.com, CIN : L11100TG1982PLC003492

**31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల సారాంశము**

(రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు | |
|---|---|---|---|---|---|
| | 31.03.2026 | 31.12.2025 | 31.03.2025 | 31.03.2026 | 31.03.2025 |
| | ఆడిట్‌అయినవి | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి | |
| కొనసాగుతున్న ఆపరేషన్స్: | | | | | |
| I. ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 2,464.35 | 1,588.88 | 1,771.74 | 9,359.11 | 9,666.97 |
| II. ఇతర ఆదాయము | 8.85 | 110.21 | 85.60 | 158.03 | 126.60 |
| III. మొత్తం ఖర్చులు | 3,033.96 | 2,386.88 | 2,412.01 | 11,926.53 | 13,514.87 |
| IV. ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయించబడిన/లేదా అసాధారణ ఐటమ్స్‌కు ముందు) (I+II-III) | (560.76) | (687.79) | (554.67) | (2,409.39) | (3,721.30) |
| V. ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించబడిన/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | (560.76) | (687.79) | (554.67) | (2,409.39) | (3,721.30) |
| **VI. ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్ను తరువాత (మినహాయించబడిన/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత)** | **(967.69)** | **(518.73)** | **(413.81)** | **(2,302.34)** | **(2,515.65)** |
| నిలిపివేసిన ఆపరేషన్స్: | | | | | |
| VII. ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) పన్ను తరువాత | 791.73 | (51.68) | 15.63 | 773.51 | 238.43 |
| VIII. ప్రస్తుత కాలమునకు నికర లాభం/(నష్టం) (VI+VII) | (175.96) | (570.42) | (398.18) | (1,528.83) | (2,277.22) |
| **IX. ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))** | **(153.94)** | **(570.42)** | **(408.82)** | **(1,506.81)** | **(2,287.86)** |
| X. చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఒకొక్క షేర్‌కు ముఖ విలువ రూ. 10/-) | 801.67 | 801.67 | 801.67 | 801.67 | 801.67 |
| XI. రిజర్వులు (రివాల్యేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్‌అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | - | - | - | 1,764.55 | 3,271.35 |
| XII. ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-ల చొప్పున) | | | | | |
| ఆపరేషన్స్ కొనసాగుతూ | | | | | |
| బేసిక్ & డైల్యూటెడ్ (త్రైమాసికానికి వార్షికం కానివి) | (12.07) | (6.47) | (5.16) | (28.72) | (31.38) |
| ఆపరేషన్స్ నిలిపివేసిన: | | | | | |
| బేసిక్ & డైల్యూటెడ్ (త్రైమాసికానికి వార్షికం కానివి) | 9.88 | (0.64) | 0.19 | 9.65 | 2.97 |

గమనికలు:
ఎ) 31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసికపు మరియు ఆర్థిక సంవత్సరం కొరకు పైన తెలిపిన ఫలితములను సంబంధిత రూల్స్‌తో చదువబడుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద సూచించినట్లుగా భారతీయ గణాంక ప్రామాణికమును (Ind-AS)కు అనుగుణంగా మరియు సెబి ద్వారా జారీ చేసిన మార్గదర్శకములు మరియు ఇతర గణాంక విధానాలను అనుసరించి తయారు చేయడమైనది.
బి) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు తేది: 27.05.2026న జరిగిన సంబంధిత సమావేశములలో బోర్డు డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
సి) పూర్వపు ఆర్థిక ఫలితాల నమూనాలో ఎక్కడైతే అవసరమని భావించినారో అక్కడ రీ గ్రూప్/తిరిగి ఏర్పాట్లు/తిరిగి పేర్కొనబడినవి.
డి) పైన తెలిపిన ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల నమూనా యొక్క సవివరమైన సారాంశమును సెబి LODR రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీల వెబ్‌సైట్ www.keerthiindustries.com వద్ద కూడా లభ్యమగును.

కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరఫున
సం/-
(Er. J.S. రావు)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00029090

ప్రదేశము: హైదరాబాద్
తేది: 27.05.2026

**శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్** CIN: L17291TG2009PLC064849
రిజిస్టర్డ్ ఆఫీస్: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్డు, సికింద్రాబాద్-500003. ఫోన్: 91-40-27843333, వెబ్‌సైట్: www.sheshadri.in, ఇ-మెయిల్: info@sheshadri.in

**31/03/2026తో ముగిసిన సంవత్సరపు ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల సారాంశం** (రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు | |
|---|---|---|---|---|---|
| | 31-03-2026 (ఆడిట్‌అయినవి) | 31-12-2025 (ఆడిట్‌కానివి) | 31-03-2025 (ఆడిట్‌అయినవి) | 31-03-2026 (ఆడిట్‌అయినవి) | 31-03-2025 (ఆడిట్‌అయినవి) |
| ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరం) | 902.13 | 815.84 | 888.41 | 3,405.41 | 3,445.86 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్ను, మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 96.80 | 100.49 | 131.46 | 443.44 | 355.37 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 96.80 | 100.49 | 611.42 | 218.43 | 835.32 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్ను తరువాత (మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 96.79 | 100.49 | 613.30 | 218.42 | 837.21 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 93.98 | 100.49 | 613.30 | 215.61 | 837.21 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 495.96 | 495.96 | 495.96 | 495.96 | 495.96 |
| రిజర్వులు (క్రితం సంవత్సరం బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వు రీవాల్యుయేషన్ మినహాయించి) | | | | | |
| ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానిది) | | | | | |
| బేసిక్: (రూ.) | 1.89 | 2.03 | 12.37 | 4.35 | 16.88 |
| డైల్యూటెడ్: (రూ.) | 1.89 | 2.03 | 12.37 | 4.35 | 16.88 |

గమనికలు: పైన తెలిపిన త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశమును సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లో రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.sheshadri.in) వద్ద కూడా లభించును.

బోర్డు డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్
జితేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00041946)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-05-2026

# రైతుల్లో ఆందోళన వద్దు..





**వచ్చే 15 రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేస్తాం**

**అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

**ధాన్యం నిల్వ ఉంచేందుకు అదనంగా గోదాంలను ఏర్పాటు చేయడం జరుగుతోంది**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**

**వనపర్తి ప్రతినిధి, మే 28 (నినాదం):** వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం ప్రతి ఒక్క గింజను కొనుగోలు చేసి వచ్చే 15 రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండలం చిట్యాల శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం నిల్వ కోసం అదనంగా ఏర్పాటు చేసిన గోదామును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి సందర్శించి అక్కడ జరుగుతున్న అన్లోడ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఆ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బాయిల్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అకాల వర్షం కారణంగా 600 మెట్రిక్ టన్నుల ధాన్యం తడవగా వాటిని బాయిల్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు. జిల్లాలో గత రెండేళ్ల నుంచి రికార్డు స్థాయిలో వరి ధాన్యం దిగుబడులు వస్తున్నాయని తెలిపారు. గతంలో సీజన్ కు1,50,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చేదని, గత రెండేళ్ల కాలం నుంచి ఒక సీజన్ కు జిల్లాలో 2,50,00 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడి వస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో అత్యధిక దిగుబడి ధాన్యం నిల్వ కోసం గోదాముల్లో స్థలం కొరత ఏర్పడుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఈసారి వరి ధాన్యం కోతలు ఆలస్యంగా ప్రారంభం కావడం, బీహార్ నుండి వచ్చే హమాలీల కొరత కూడా కొనుగోళ్ల ప్రక్రియ నెమ్మదిగా సాగడానికి ఒక కారణమని తెలిపారు. జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు 1,50,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించడం జరుగుతోందని, ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల దాకా కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని 45 ప్రాంతాల్లో అన్లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం నిలువకు స్థలం కొరత ఏర్పడిన నేపథ్యంలో చిట్యాల మార్కెట్ యార్డులోని షెడ్ 1 ను గోదాముగా మార్పిడి చేసుకొని ధాన్యాన్ని అన్లోడింగ్ చేసి నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అదనంగా స్థలాలను ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హమాలీలను సైతం వీలైనంత ఎక్కువ మందిని రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ చిమనగుంటపల్లి శివారులో ఉన్న లక్ష్మి వెంకటేశ్వర గోదామును సందర్శించి అక్కడ కూడా అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. హమాలీలను ఎక్కువ మందిని రప్పించి అన్లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఆర్ డి ఓ పిడి ఉమాదేవి, కార్మిక శాఖ అధికారి రవి, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్, డి సి ఓ రాణి, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై ఆంజనేయులు, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## తెలుగు ప్రజల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్

- ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, మే 28 (నినాదం):** ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఐడిపిఎల్ చౌరస్తా వద్ద ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఖ్యాతిని విశ్వ వ్యాప్తంగా తీసుకెళ్లిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, సినీ రంగంలో గొప్ప నటనతో ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జై రామ్, రంగారావు, కూన రాఘవేందర్ గౌడ్, మోటే శ్రీనివాస్ యాదవ్, గడ్డం రాజేందర్ రెడ్డి, రవి, దిలీప్, శంకరయ్య, రవీందర్ గుప్తా, మల్లం శీను, శంకర్ గౌడ్,



తోకల శీను, శ్రీకాంత్ ,నోటు ఓంకార్, శివ, సురేందర్, క్రాంతి తదితరులతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన ఆశావర్కర్స్

- ఆశా వర్కర్ల డిమాండ్లపై సానుకూల స్పందన
- దశలవారీగా పరిష్కరిస్తాం : మంత్రి అడ్లూరి

**ధర్మపురి మే 28( నినాదం):** రాష్ట్రంలోని ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు ఆశా వర్కర్లు గురువారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, విధుల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, సంక్షేమ సదుపాయాల కల్పన వంటి అంశాలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు.వారి వినతిని స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో, గర్భిణీలు మరియు చిన్నారుల సంరక్షణలో ఆశా కార్యకర్తలు విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. దశలవారీగా



సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఆశా వర్కర్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ప్రజలకు సేవలు కొనసాగించాలని మంత్రి ఆశా కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆశా వర్కర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకూ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తాం

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు**

**ఇసుక రవాణా వాహనాలను ధాన్యం కొనుగోలుకు వినియోగించాలి**

**డిఫాల్ట్ రైస్ మిల్లులు బకాయిలు చెల్లిస్తే ధాన్యం కేటాయింపు**

**మే నెలాఖరులోగా యాసంగి కొనుగోళ్లు పూర్తి చేయాలి**

**ధాన్యం కొనుగోలుపై అధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రి ఉత్తమ్**



**పెద్దపల్లి రూరల్,మే 28(నినాదం):** ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం పెద్దపల్లి ఐ.డి.ఓ.సీ.లో నిర్వహించిన యాసంగి ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు.15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు.మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని,రైతులకు మాత్రం నష్టం జరగనివ్వమన్నారు.గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు. రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇసుక రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8575



ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా,ఎఫ్.సీ.ఐ. కేవలం 51 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందన్నారు.ఎఫ్.సీ.ఐ. కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు.డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని,ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు.అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు.కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు.జిల్లాలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ విప్ విజయరమణారావు మాట్లాడుతూ,ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని,అందుకు అనుగుణంగా రైస్ కేటాయింపులు పెంచాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లాలో యాసంగిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు రూ.788 కోట్ల విలువైన 3.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.జూన్ 5 నాటికి 100 శాతం కొనుగోళ్లు పూర్తి చేస్తామని వెల్లడించారు.ఆన్లైన్ ఎంట్రీలు,ట్రక్ షీట్ జనరేషన్,రైతుల చెల్లింపుల్లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు.జిల్లాలో 6.9 లక్షల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 5.7 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగంలో ఉన్నాయని,ఇంకా 1.2 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం అందుబాటులో ఉందన్నారు.మొక్కజొన్న కొనుగోళ్లు కూడా సమర్థవంతంగా కొనసాగుతున్నాయని,ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసి అవసరమైన నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ,యాసంగి సీజన్ లో లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 185 కొనుగోలు కేంద్రాల ద్వారా 65 వేలు మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.భూపాలపల్లి జిల్లాకు సంబంధించి పెద్ద పల్లిలో 20 వేల వరంగల్ లో 20 వేల మెట్రిక్ టన్నుల, హన్మకొండ లో 10 వేల మెట్రిక్ టన్నులు మిల్లింగ్ కొరకు పౌరసరఫరాల శాఖ అలాట్మెంట్ చేసిందని తెలిపారు.భూపాలపల్లి జిల్లాలో హర్వెస్టింగ్ కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా జరుగుతుందని,చాలా మండలాలో ఇంకా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావాల్సి ఉందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు 100 మట్టి,ఇసుక రవాణా వాహనాలను కూడా ధాన్యం కొనుగోళ్ల కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో స్టోరేజీ ప్లేస్ తక్కువగా ఉన్నందున ఇతర జిల్లాల మిల్లులకు కూడా ట్యాగ్ చేయాలని కోరారు. అంతకు ముందు పెద్ద కలవల్ల ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య,సురేష్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,జిల్లా సహకార అధికారి శ్రీమాల,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కాలిందిని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

DANLAW® TECHNOLOGIES INDIA LIMITED

**డాన్లా టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్**

యూనిట్ నెం.లు: 201, 202 & 203, గౌర ఫౌంటెన్‌హెడ్, HUDA టెక్నో ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్ - 500081
CIN : L72200TG1992PLC015099, ఇ-మెయిల్ ID: info@danlawtech.com ఫోన్ +91-40-23542499, ఫ్యాక్స్ :+91-40-23541671

**31 మార్చి, 2026 నాటి త్రైమాసికపు మరియు వార్షిక ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల సారాంశం**
అకౌంటింగ్ స్టాండర్డ్ (Ind AS) ప్రకారం — రూ. లక్షలలో

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | వార్షిక ముగింపు | |
|---|---|---|---|---|---|
| | 31-03-2026 | 31-12-2025 | 31-03-2025 | 31-03-2026 | 31-03-2025 |
| (దిగువ గమనికలను రిఫర్ చేయండి) | (ఆడిట్ అయినవి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ అయినవి) | (ఆడిట్ అయినవి) | (ఆడిట్ అయినవి) |
| ఆపరేషన్స్ నుండి ఆదాయం | | | | | |
| (ఎ) ఆపరేషన్స్ నుండి రెవెన్యూ | 8,003.31 | 6,156.79 | 6,231.25 | 26,195.55 | 21,837.92 |
| (బి) ఇతర ఆదాయం | 28.61 | 24.02 | 25.26 | 104.86 | 96.36 |
| మొత్తం రెవెన్యూ | 8,031.92 | 6,180.81 | 6,256.51 | 26,300.41 | 21,934.28 |
| పన్నుకు పూర్వము ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 1,283.19 | 610.61 | 880.87 | 3,101.32 | 2,539.86 |
| పన్ను తర్వాత ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 953.51 | 448.43 | 651.87 | 2,298.89 | 1,892.03 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం | 953.36 | 448.43 | 645.92 | 2,298.74 | 1,886.07 |
| ఈక్విటీ వాటా మూలధనం | 487.07 | 487.07 | 487.07 | 487.07 | 487.07 |
| గత అకౌంటింగ్ సంవత్సరపు బ్యాలెన్స్ షీట్ ప్రకారం రీవాల్యూయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు | | | | 9,484.52 | 7,185.80 |
| ఒక వాటాకు ఆదాయములు | | | | | |
| (ఎ) బేసిక్ | 19.58 | 9.21 | 13.38 | 47.20 | 38.85 |
| (బి) డైల్యూటెడ్ | 19.58 | 9.21 | 13.38 | 47.20 | 38.85 |

గమనికలు:
1) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు మే 28, 2026న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2) పైన తెలిపిన వివరమైన ఆర్థిక ఫలితాల సారాంశం సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి సారాంశం కంపెనీ వెబ్‌సైట్ అనగా www.danlawtechnologies.com మరియు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com లో లభించును.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28.05.2026

ఫలితాలు చూడదానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
రాజు ఎస్ దండు
చైర్మన్
DIN : 00073484

**శ్రీ హవిష హాస్పిటాలిటీ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: వేణూస్ ప్లాజా, బేగంపేట్, హైదరాబాద్-500016 ఇండియా.
CIN: L40102TG1993PLC015988, Tel: +91 40 27902929, 27905656, E-mail: cs@srihavisha.in, Website: www.srihavisha.in

**31 మార్చి 2026 నాటి 4వ త్రైమాసిక మరియు ఆర్థిక సంవత్సర ముగింపు కొరకు అడిట్ అయిన స్వతంత్ర ఆర్థిక పలితాల స్టేట్‌మెంట్**

ఆడిట్ కమిటీ సిఫారసుల ఆధారంగా శ్రీ హవిష హాస్పిటాలిటీ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, (ది కంపెనీ) డైరెక్టర్ల బోర్డు తేది 27 మే, 2026 బుధవారం నాడు జరిగిన వారి సమావేశంలో 31 మార్చి 2026 నాటి 4వ త్రైమాసిక మరియు అర్థిక సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ చేసిన స్వతంత్ర ఆర్థిక పలితాలను ఆమోదించినారు.

పైన తెలిపిన ఆర్థిక పలితాలు / వాటిపైన పరిమిత సమీక్ష నివేదికలతో పాటు కంపెనీ వెబ్ సైట్ https://srihavisha.in/quarterly-reports/ లో లభిస్తాయి మరియు దిగువ ఇవ్వబడిన క్విక్ రెస్పాన్స్ కోడ్ స్కానింగ్ ద్వారా కూడా పొందవచ్చును.

ప్రదేశం : హైదరాబాద్,
తేది : 29.05.2026

శ్రీ హవిష హాస్పిటాలిటీ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్,
డైరెక్టర్ల బోర్డు కొరకు మరియు తరపున
సం/- వెంకట్ మనోహర్ దొంతంశెట్టి
మేనేజింగ్ డైరెక్టర్,
DIN:00223342

**స్టాండర్డ్ షూ సోల్ అండ్ మోల్డ్ (ఇండియా) లిమిటెడ్**
CIN:- L24119TS1973PLC199873
201 బి, 2వ అంతస్తు, షాంగ్రీల్ల ప్లాజా, రోడ్ నం 2, పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, బంజారా హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500034. ఫోన్: +91 63047 19944, ఇ-మెయిల్ : sssmil.1907@gmail.com (రూ. లక్షలలో)

**31 మార్చి, 2026 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు స్వతంత్ర ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల సారాంశం**

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు | |
|---|---|---|---|---|---|
| | 31.03.2026 (ఆడిట్ అయినవి) | 31.12.2025 (ఆడిట్ కానివి) | 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.03.2026 (ఆడిట్ అయినవి) | 31.03.2025 (ఆడిట్ అయినవి) |
| 1) ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 |
| 2) పన్నులకు పూర్వము ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) | (4.24) | (0.69) | (6.21) | (11.61) | (18.56) |
| 3) పన్నుల తర్వాత ప్రస్తుత కాలమునకు లాభము / (నష్టము) | (4.24) | (0.69) | (6.21) | (11.61) | (18.56) |
| 4) ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/ (నష్టం) కలిగినది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (4.24) | (0.69) | (6.21) | (11.61) | (18.56) |
| 5) చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఒక్కొక్క షేర్‌కు రూ.10/- ముఖ విలువ) | 518.15 | 518.15 | 518.15 | 518.15 | 518.15 |
| 6) ఇతర ఈక్విటీ | 0.00 | 0.00 | 0.00 | (609.13) | (597.52) |
| 7) ఒక్కొక్క షేర్‌కు ఆదాయం : బేసిక్ & డైల్యూటెడ్ (వార్షికము కానిది). | (0.08) | (0.01) | (0.12) | (0.22) | (0.36) |

గమనికలు:
పైన తెలిపిన వివరమైన ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల సారాంశం సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్ వద్ద దాఖలు చేయబడినది. పైన తెలిపిన ఫలితముల పూర్తి సారాంశం స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు లిస్టెడ్ ఎన్‌టిటీ www.sssmil.com లో లభించును మరియు ఇందులో ఏర్పాటు చేసిన క్విక్ రెస్పాన్స్ కోడ్‌ను స్కానింగ్ చేయుట ద్వారా కూడా యాక్సెస్ చేయవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్
తేది : 28.05.2026

ఫలితాలు చూడదానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

స్టాండర్డ్ షూ సోల్ అండ్ మోల్డ్ (ఇండియా) లిమిటెడ్
సం/-
శ్రీ రాకేష్ కొల్ల
పూర్తి కాలపు డైరెక్టర్
DIN : 09785871

**లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్**
CIN: L65920TG1923PLC000044
రిజిస్టర్డ్ ఆఫీస్: 1-10-60/3, "సూర్యోదయ", 1వ అంతస్తు, బేగంపేట, హైదరాబాద్-500016.
టెలీ నెం. 040-27760301/27767794, ఇ-మెయిల్: lakshmi_lfic@yahoo.com, వెబ్‌సైట్: www.lakshmifinance.org.in

**31 మార్చి, 2026తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల సారాంశం** (మొత్తం రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 31.03.2026 (ఆడిట్‌అయినవి) | సంవత్సరపు ముగింపు 31.03.2026 (ఆడిట్‌అయినవి) | త్రైమాసికపు ముగింపు 31.03.2025 (ఆడిట్‌అయినవి) |
|---|---|---|---|---|
| 1. | నిర్వహణల నుండి మొత్తము ఆదాయము | 203.68 | 701.67 | 169.43 |
| 2. | ప్రస్తుత కాలమునకు/సంవత్సరమునకు నికర లాభము/(నష్టం) (పన్ను మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు పూర్వము) | (470.14) | (125.04) | (479.80) |
| 3. | ప్రస్తుత కాలమునకు/సంవత్సరమునకు నికర లాభము/(నష్టం) పన్ను తరువాత (మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | (470.14) | (125.04) | (479.80) |
| 4. | ప్రస్తుత కాలమునకు/సంవత్సరమునకు నికర లాభము/(నష్టం) పన్ను తరువాత (మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | (277.14) | (71.46) | (263.77) |
| 5. | ప్రస్తుత కాలము/సంవత్సరమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/(నష్టం) కలిగియున్నది (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | (277.27) | (71.59) | (268.17) |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి షేర్ రూ. 10/-) | 300.00 | 300.00 | 300.00 |
| 7. | రిజర్వులు (రివాల్యేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్‌అయిన బ్యాలెన్స్ షీటల్ చూపిన విధంగా | - | - | - |
| 8. | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన లేక కొనసాగకపోయిననూ) -బేసిక్ మరియు డైల్యూటెడ్ - (రూ.) | (9.24) | (2.38) | (8.79) |

గమనికలు:
1. పైన తెలిపిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షింపబడినవి మరియు 28 మే, 2026న జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదించబడినవి.
2. కంపెనీ సభ్యుల ఆమోదానికి లోబడి 31 మార్చి, 2026తో ముగిసిన సంవత్సరం కొరకు ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున ఒక ఈక్విటీ వాటాకు రూ. 2.50/- (25%) వంతున డివిడెండును బోర్డు వారు సిఫారసు చేసినారు.
3. పైన తెలిపిన త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల సవివరమైన నమూనా యొక్క సారాంశము సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయడమైనది. త్రైమాసికపు/సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లో మరియు జాబితా చేయబడిన సంస్థ వద్ద కూడా లభ్యమగును.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 28.05.2026

ఫలితాలను వీక్షించడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
లక్ష్మీ ఫైనాన్స్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
సం/-
కె. హరిచంద్ర ప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్ (DIN: 00012564)

## ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే

**మల్కాజ్‌గిరి, మే 28 (నినాదం):** యాప్రాల్‌లో నిర్వహించిన బొడ్రాయి పండుగ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు.



స్థానిక భక్తులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. ప్రజలతో ఆప్యాయంగా మమేకమై పండుగ ప్రాముఖ్యతను వివరించి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు శోభా, విక్రమ్, రమేష్, లక్ష్మణ్, ప్రవీణ్, నర్సింగ్ రావు, వెంకన్న, హేమంత్ పటేల్, వంశీ, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం అనాలోచిత పాలన కన్నీటి పాలైన అన్నదాతల బతుకులు

### బీఆర్ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 28 (నినాదం) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లేని అసమర్థ పాలన వల్లే నేడు అన్నదాతల బతుకులు కన్నీటిపాలవుతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన అకాల గాలివాన బీభత్సానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు.సమయానికి కొనుగోలు కేంద్రాలు తెరిచి, ధాన్యాన్ని సేకరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోళన వ్యక్తం చేశారు . రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వల్లే లక్షలాది వడ్ల బస్తాలు, మొక్కజొన్న బస్తాలు ఒంగోలు కేంద్రాల వద్ద కల్లాలలో తడిసి ముద్దయ్యాయి. చేతికొచ్చిన పంట చేతికందకుండా నీటిపాలవుతుంటే రైతుల కడుపు మండుతోందని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలను నట్టేట ముంచిన కాంగ్రెస్ సర్కార్‌ను గద్దె దించే వరకు, రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతుల పక్షాన పోరాటం ఆపేది లేదని వీరారెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తక్షణమే తడిసిన ప్రతి గింజనూ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాద్రి పృథ్వీరాజ్





**పటాన్చెరు, మే28(నినాదం) :** త్యాగానికి, భక్తికి, సోదరభావానికి ప్రతీకగా జరుపుకునే పవిత్రమైన బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని మురాద్ అలీ షా దర్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ప్రేమ, ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ అనేది త్యాగం, మానవత్వం, దైవభక్తికి నిదర్శనం అని పేర్కొన్న పృథ్వీరాజ్ అన్ని మతాలు శాంతి, ప్రేమ, సోదరభావాన్నే బోధిస్తాయని తెలిపారు. ప్రజలంతా కలిసిమెలిసి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి , బాయికాడి విజయ్ , శ్రీధర్ చారి , ధనరాజ్ గౌడ్ , గుండమోల్ల రాజు, వీరారెడ్డి , ముస్లిం సోదరులు మరియు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## దుబ్బాక మున్సిపల్ పరిధిలో బీజేపీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ సమావేశం నిర్వహణ



**దుబ్బాక, మే 28 (నినాదం) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ఎస్ ఐ ఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ ఐ ఆర్ ప్రాముఖ్యత, రాబోయే కాలంలో దాని అవసరం, అలాగే బి ఎల్ విధులు మరియు బాధ్యతలపై క్లుప్తంగా చర్చించారు. ఈ సమావేశం బీజేపీ దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు దోరగొల్ల శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలిష్ గౌడ్ పాల్గొనగా, ప్రధాన వక్తగా దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ పల్లె వంశీకృష్ణ గౌడ్ హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. అలాగే రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు తిరుమల రెడ్డి, బీజేపీ జిల్లా నాయకుడు సుభాష్ రెడ్డి, దిశ బోర్డు సభ్యుడు సుంకుజు ప్రవీణ్ కుమార్, దుబ్బాక బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు కనకరాజు, మెరుపుల సాయి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## ఈద్గాను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సుమతి

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు



**ఎల్బీనగర్, మే28 (నినాదం):** బక్రీద్ సందర్భంగా గురువారం మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి సరూర్ నగర్ కట్ట మీద ఉన్న ఈద్గాను పోలీస్? బందోబస్తును పరిశీలించారు. ఈద్గా పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలు, సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు పరస్పర సహకారంతో పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ,లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ ప్రార్థనలు జరుపుకున్న ముస్లిం సోదరులు



**వెల్దుర్తి, మే 28 (నినాదం):** వెల్దుర్తి మండల కేంద్రంలో బక్రీద్ పండగ సందర్భంగా మసీదులలో ముస్లిం భక్తులు మత పెద్దలు చిన్నారులు ఉదయం నుండే ప్రార్థన మందిరాలు కలకలాడుతూ స్నేహితులు ఒకరికొకరు కులం మతం లేకుండా ఈద్ ముబారక్ అని తెలుపుతూ నవ్వులతో పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఈద్ ముబారక్ అని తెలుపుకున్నారు అదేవిధంగా మాసాయిపట మండలంలో పురాతన మసీదులో చుట్టుపక్కల గ్రామాల మైనార్టీ సోదరులు ఉదయం నుండే ప్రార్థ నలు జరుపుకొన్నారు అనంతరం మాసాయిపేట గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి తోపాటు వార్డు సభ్యులు గ్రామస్తులు క్లాస్ మెంట్స్, స్నేహితులు, ఒకరికొకరు, ఈద్ ముబారక్, అని, అలైబాలై, తీసుకున్నారు. అనంతరం రామంతపూర్ మసీదులో ప్రార్థనలు జరుపుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ముస్లింలు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు అని గ్రామ ప్రజలకు తెలిపారు.

### స్వదేశం తిరిగి వచ్చిన కొలను హనుమంతరెడ్డికి

## ఘన స్వాగతం పలికిన దమ్మని శ్రావణ్ కుమార్.



**కుత్బుల్లాపూర్, మే 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కొలను హనుమంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్, బహుదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసగారి శ్రీనివాస్, సంతోష్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ధాన్యం అన్‌లోడింగ్ జరగాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**కొల్చారం, మే28 (నినాదం) :** వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గోడౌన్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం కొల్చారం మండల వరిగుంతం గ్రామంలోని గోడౌను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు , నిల్వ కోసం ఏర్పాటు చేసిన గిడ్డంగిని పరిశీలించారు. సేకరించిన వరి ధాన్యాన్ని ఈ గిడ్డంగిలో నిల్వ చేయనున్నట్లు తెలిపారు. గిడ్డంగిలోని నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు ,భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..



ధాన్యం అన్లోడింగ్ త్వరగా జరగాలని, లారీలను, లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, అన్లోడింగ్ ఆలస్యం జరగకుండా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్లోడింగ్ లో



హమాలీని షిఫ్ట్ ల ప్రకారం పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో మళ్ళీ

## పసుపు జెండా..

### టిడిపికి పూర్వ వైభవం ఖాయం!



**ఆమనగల్లు,మే28(నినాదం):** తెలంగాణలో తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందేకార్ యాదిలాల్ ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన, నివాళులర్పించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పేదల కోసం కృషి చేసిన టిడిపిని ప్రజలు మళ్ళీ ఆదరిస్తారని, రాష్ట్రంలో పార్టీ జెండా రెపరెపలాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాక్షరీ, నర్సింహా, పద్మనాభం, వజ్రలింగం, శ్రీనాథ్, తదితరులున్నారు.

### రైతులతో కలిసి ధర్నా నిర్వహించిన

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**వెల్దుర్తి, మే 28 (నినాదం):** అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి ధర్నా మాజీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వెల్దుర్తి నుంచి మెదక్ నర్సాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని రైతుల తో కలిసి మొలికెత్తిన ధాన్యం తో ధర్నా చేపట్టారు. చివరి గింజ వరకు కొంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వ అధికారులు, ఇప్పుడు తడిసిన ధాన్యం కొంటారా లేదా అని ప్రశ్నించారు. తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక మొలకెత్తిన దానిని పరిస్థితి ఏంటి అని కూడా ప్రశ్నించారు. వర్షం పడే సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వ అధికారులు ముందే జాగ్రత్త పడి ఉంటే ధాన్యం మొలకెత్తే పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. ఏదేమైనా రైతుల ధాన్యం అంతా కొనుక్కొని రైతులకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకోళ్ల పాల్గొని తన నిరసనను వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



**కొడంగల్, మేఅ28(నినాదం) :** తెదేపా వ్యవస్థాపకుడు,స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం అని తెదేపా నాయకులు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు ఓలర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, తెలుగు గొప్పతనాన్ని,తెలుగు వారి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని గుర్తుకు చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రజలకు సేవ చేసి, ప్రజలు మెచ్చిన పాలన అందించి ప్రజల మదిలో స్థానం పొందాడని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో సామల వెంకటప్రసాద్, అచ్చుతారెడ్డి, అంజిలయ్య, అమృతరెడ్డి, తలారి శేఖర్, మల్లేష్, వెంకటయ్య, మన్నెబస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు

## జీహెచ్ఎంసీ ఎన్నికలే లక్ష్యం

### నాయకులకు.. కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం

**రాజేంద్రనగర్,మే 28(నినాదం):** రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం మైలార్‌దేవ్‌పల్లి లోని తన నివాసం వద్ద కాటేదన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లతో ఎమ్మెల్యే సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ లెవెల్ మెంబర్లను గుర్తించి, బూత్ కమిటీలను వేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి. రానున్న ఎన్నికల్లో పార్టీ నిలబెట్టే అభ్యర్థుల



గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో, కష్టపడి కృషి చేయాలి. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తులో ఖచ్చితంగా తగిన గుర్తింపు, మంచి స్థానాలు ఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రెసిడెంట్ ధనుంజయ, సరికొండ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

### బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీ స్నేహ మెహ్రా

### పండగలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి



**వికారాబాద్, మే28(నినాదం):** జిల్లాలో ముస్లింలు గురువారం బక్రీద్ పండగను ప్రత్యేక ప్రార్థనలతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాల వద్ద చేరుకుని పవిత్ర కూరాన్ లోని పలు అంశాలను మతబోధకులు వివరించారు. అనంతరం సామూహిక ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు అలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్ద ఈద్గాకు వెళ్ళే దారిని ఎర్రమట్టి అక్రమార్కులు తవ్వివేయడం ప్రార్థన కోసం రాకపోకలకు కొంత ఇబ్బంది కలిగింది. ఈ సమస్యకు కారణమైన వారిపై చర్యతీసుకోవాలని ప్రార్థన కోసం వచ్చిన ముస్లీమ్ లు అక్కడ ఉన్న పోలీసులను కోరారు. ఈ ఘటన మినహా జిల్లాలో బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుకున్నారు. తాండూర్ లో ప్రభుత్వచిఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముస్లీం సోదరులను కలిసి పండగ శుభాకాంక్షలు



తెలియజేశారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పర్యవేక్షించారు. జిల్లాలో బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు వీలుగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ఈ రోజు ఆమె జిల్లాలోని పాత తాండూర్ ఈద్గా, వికారాబాద్ పట్టణంలోని అలంపల్లి ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఈద్గా వద్ద ప్రార్థనలకు హాజరయ్యే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముస్లీమ్ లు ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో పండుగను జరుపుకోన్నదుకు అభినందనలు తెలిపారు. బక్రీద్ ప్రార్థనలలో పాల్గొన్న ముస్లిం సోదరులందరికీ జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె ఈద్గా ల దగ్గర ప్రార్థనలకు వచ్చిన చిన్న పిల్లలకు ఈద్ ముబారక్ తెలుపుతూ వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు

### తెలంగాణ తెలుగు యువత

### రాష్ట్ర నాయకులు చింతల నరేష్ ముదిరాజ్

**మల్కాజిగిరి, మే28(నినాదం) :** బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించి, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం నిరంతర కృషి చేసిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర నాయకులు చింతల నరేష్ ముదిరాజ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతిని పురస్కరించుకుని మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర నాయకులు చింతల నరేష్ ముదిరాజ్ పాల్గొని ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ ముదిరాజ్



మాట్లాడుతూ తెలుగు ప్రజల అభ్యున్నతికి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి, పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన ఘనత ఎన్ టి ఆర్ కె దక్కిందని, ఎన్ టి ఆర్ స్ఫూర్తిని గుండెల్లో నింపుకుని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పితాని సత్యనారాయణ, బత్తిని నరసింహ గౌడ్, నాగేశ్, అనూష, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ : సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా

**ఆమనగల్లు, మే 28(నినాదం):** బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీక అని, పండుగలతో మత సామరస్యం, సోదర భావం పెంపొందుతుందని సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బక్రీద్ పండుగాను పురస్కరించుకొని కడ్తాల్ మండల కేంద్రం లో ఈద్గా వద్ద గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పర్వదిన విశిష్టతను కొనియాడారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో శాంతి యుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మసీద్ కమిటీ నిర్వాహకులు సింగిల్ విండో చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి, ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి, సీఐ సైదీ రెడ్డి, ఎస్ ఐ



వర ప్రసాద్ వార్డు సభ్యులు ఎర్రోల రాఘవేందర్,నాయకులు హనుమా నాయక్ యాటా నర్సింహ, బిక్యా నాయక్, బీచ్య నాయక్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు



**జవహర్ నగర్, మే 28 (నినాదం):** త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ వేడుకలు జవహర్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.స్థానిక ముస్లిం సోదరులంతా ఈద్గాల వద్ద, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రార్థనల కొరకు అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేశారు. కమిటీ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించారు.ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు



పాషా మియా, కార్యదర్శి టీ. కాలేషా, పర్యవేక్షణలో జవహర్ నగర్ లోని వివిధ ప్రాంతాల్లో వెంకటేశ్వర కాలనీ, వికలాంగుల కాలనీ, వైయస్సార్ నగర్,అంబేద్కర్ నగర్,మల్కారం లో మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ నూరుద్దీన్ పార్క్ ఆధ్వర్యంలో,బక్రీద్ ప్రార్థనలు ఎంతో క్రమశిక్షణతో, ప్రశాంతంగా సాగాయి. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ప్రపంచ శాంతి, సోదరభావం వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ప్రత్యేక దువా చేశారు.ఈ వేడుకల్లో అసోసియేషన్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో ముస్లిం ప్రజలు పాల్గొన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాచుసిన స్థానిక పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలు తెరవాలి

### బీజేవైఎం డిమాండ్!

**ఆమనగల్లు, మే28(నినాదం) :** తలకొండపల్లి మండల కేంద్రంలో వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు నిలకంఠ పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటను కనీసం మద్దతు ధరకు అమ్ముకునే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద, కౌలు రైతుల సంక్షేమం కోసం సీసీ కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ అనిల్ ముదిరాజ్, పుట్ట నాగరాజు, విజయ్ పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో లబ్ధిదారులకు అందజేత



**కరీంనగర్, మే28(నినాదం):** రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజాల స్వామి గౌడ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ, సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు గొప్ప వరం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంజాల శ్రీనివాస్, వార్డు సభ్యుడు బుస ప్రశాంత్, కార్యకర్తలు బుస సంపత్, క్యాదాసి నిశాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకూ వడ్లు కొనుగోలు

### రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మే28(నినాదం):** కరీంనగర్ మండలం నగునూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వాహనాలు, హమాలీల కొరత కారణంగా కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వమని హామీ ఇచ్చారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అకాల వర్షాలు వచ్చినా రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో నిల్వ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక గోదాములు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వారంలోగా కేంద్రంలో పెండింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, ప్రతి రైతుకు అండగా ఉంటామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంచాల లక్ష్మణ్ రావు, ఉపసర్పంచ్ హన్మంతరావు, కేంద్ర ఇన్‌చార్జి అజయ్, అశోక్ రెడ్డి, కృష్ణారెడ్డి, సాయిల్ల రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరాలి



**మంచిర్యాల, మే 28 (నినాదం):** ఈ ఏడాది నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలో పర్యటించారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఎస్ఆర్పీ ఓసీలో 12 టన్నులు క్రేన్ను ఏరియా జీఎం శ్రీ మునిగంటి శ్రీనివాస్ గారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉపరితల గనిలో పర్యటించారు. గత ఏడాది శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని రెండు ఉపరితల గనుల్లో కాంట్రాక్టు ఒప్పంద సమస్యల కారణంగా ఆశించిన ఉత్పత్తి జరగలేదన్నారు. ఈసారి ముందస్తు ప్రణాళికలతో నూటికి నూరు శాతం ఉత్పత్తికి కృషిచేయాలని అని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా యంత్రాల వినియోగం విషయంలో ఆపరేటర్లు సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించాలని కోట్లు వెచ్చించి అందుబాటులోకి తెచ్చిన యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి అని సూచించారు ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ఇంజనీరింగ్ సెక్షన్లో సేవలు అందిచటం అభినందనీయం అని మరింత నిబద్ధతతో తమ ప్రాధాన్యత చాటేలా విధులు నిర్వహించాలి అని సూచించారు. బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం వీరభద్రం, ఎస్ ఓ టూ జీఎం . సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం బ్రాంచి అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# మసీదులు, ఈద్గాల అభివృద్ధికి రూ.7 కోట్ల నిధులు

### పేద ముస్లింల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు





**ధర్మపురి మే 28(నినాదం):** రాష్ట్ర ప్రభు త్వం ముస్లింల సంక్షేమం, అభ్యున్న తికి కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్మపురిలోని ఈద్గాలో గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా పేద ముస్లిం కుటుంబాల అభ్యున్నతి కోసం విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పన దిశగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని మసీదులు, ఈద్గాల అభివృద్ధికి రూ.7 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ నిధులతో మసీదుల మరమ్మతులు, ప్రహరీ గోడలు, తాగునీటి వసతి, విద్యుత్ సదుపాయాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతి, యువకులకు బ్యాంకుల ద్వారా రూ.2 లక్షల వరకు రుణాలు అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని మంత్రి సూచించారు. బక్రీద్ పండుగ సోదరభావం, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్న మంత్రి, రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజలు శాంతి, సామరస్య వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం



### అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందవద్దు

### ఇప్పటికే 600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యం కొనుగోలు

### కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, మే 28(నినాదం):** అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు స్వీకరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వివిధ మండలాల రైస్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు. కరీంనగర్, గంగాధర, చొప్పదండి, రామడుగు, గన్నేరువరం మండలాల్లో కొనుగోళ్లు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 2.67 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో రూ.488.52 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. అలాగే ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వేగవంతంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచులు, హమాలీలు, లారీలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, నిల్వ, రవాణా, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. మండల స్థాయి అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సహాయం అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే 115 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తవడంతో వాటిని మూసివేసినట్లు తెలిపారు. మిగిలిన కేంద్రాల్లో కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఆదర్శంగా నిలవాలి





### రైతులకు ఇబ్బందులు లేకుండా వేగవంతంగా కొనుగోళ్లు పూర్తి చేయాలి

### పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**కరీంనగర్, మే28(నినాదం):** కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలిసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు, రైతులకు చెల్లింపులు, మిల్లులకు ధాన్యం తరలింపు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి, మొక్కజొన్న కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 115 కొనుగోలు కేంద్రాల్లో ప్రక్రియ పూర్తైనట్లు పేర్కొంటూ, మిగతా కేంద్రాల్లో కూడా కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం లోడింగ్ వెంటనే చేపట్టి మిల్లులకు తరలించాలని, మిల్లుల్లోనూ తక్షణమే అన్‌లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని స్పష్టం చేశారు. అధికారులంతా సమన్వయంతో పక్కా ప్రణాళిక ప్రకారం పనిచేసి, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో కరీంనగర్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని సూచించారు. టార్పాలిన్లు, హమాలీలు, లారీలు తదితర అవసరాల్లో ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సివిల్ సప్లై అధికారి నర్సింగరావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రేకుర్తి ఈద్గాలో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, మే28(నినాదం):** కరీంనగర్ నగరంలోని రేకుర్తి ప్రధాన ఈద్గా వద్ద గురువారం బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద మత పెద్దలు, కమిటీ సభ్యులు పోలీస్ కమిషనర్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రార్థనల అనంతరం గౌష్ ఆలం ముస్లింలతో ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ సమాజంలో శాంతి, సోదరభావం, కరుణను పెంపొందించాలని ఆకాంక్షించారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖ తరపున పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## మానవత్వం చాటుకున్న కౌన్సిలర్

### -మంద రాధా మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**జమ్మికుంట, మే 28 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో మడిపల్లె పోచమ్మ అనే వృద్ధురాలు వడదెబ్బతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మృతురాలి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ మంద రాధా మృతురాలి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల ఖర్చులకోసం 3000 రూపాయలను అందించి తన ఉదారతను చాటుకున్నారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ఎండగా ఉంటామని ధైర్య పడద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మంద రాజేష్ అంబాల అరుణ్ యశ్వంత్ ప్రభాకర్ ఇల్లందు భద్రయ్య మోతే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ఆర్యవైశ్య సేవకుడికి అరుదైన గౌరవం

### -ముక్తేశ్వర స్వామి ఆలయం డైరెక్టర్‌గా రాజన్న



**జమ్మికుంట, మే 28 (నినాదం) :** హుజురాబాద్ పట్టణానికి చెందిన నిస్వార్థ ఆర్యవైశ్య సేవకుడు తాటిపల్లి రాజన్న కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ గా నియమిస్తూ దేవాదాయ శాఖ నియామక పత్రం జారీ చేశారు. మంథని ముత్తారం గ్రామానికి చెందిన తాటిపల్లి రాజన్న వ్యాపార రిత్య హుజురాబాద్ లో గత 30 సంవత్సరాల క్రితం స్థిరపడ్డాడు. వైశ్య సామాజిక వర్గానికి సేవ కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుండే రాజన్న గతములో రెండు మార్లు మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా తన సేవలను అందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడిగా, రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ రాజకీయ వ్యవహారాల కమిటీకి ఉపాధ్యక్షుడిగా పనిచేశాడు. కాంగ్రెస్ పార్టీ అభిమానిగా, మంత్రి శ్రీధర్ బాబు కు ఎంతో సాన్నిహిత్యంగా మెలిగే రాజన్న కు దేవస్థానము డైరెక్టర్ పదవి ఇవ్వడం పట్ల వైశ్య సామాజిక వర్గం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తనపై నమ్మకంతో డైరెక్టర్ గా నియమించేందుకు సహకరించిన రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు లకు రాజన్న ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా(బక్రీద్) పండుగ



**జమ్మికుంట, మే 28 (నినాదం):** ఇస్లామీయ చరిత్ర ప్రకారం జిల్ హజ్ మాసం లోని పదో రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా దీన్నే బక్రీద్ పండుగ అని అంటారు. జమ్మికుంట మండలం బిజిగీర్ షరీఫ్ గ్రామం లోని గురువారం నాడు ఈదుల్ జుహా (బక్రీద్)ను ముస్లిం ప్రజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు చేసినారు. ముస్లిం మత గురువు మౌలానా నౌమన్ హాష్మి గారు ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మౌలానా నౌమాన్ హాష్మి గారు ప్రసంగిస్తూ ఓ నిజమైన దైవదాసుడు తన మనోవాక్కాయ కర్మల ద్వారా విశ్వాస పరిపూర్ణతను నిరుపించుకుంటే అల్లాహ్ అతనికి ఎలాంటి మహోన్నత స్థానం ప్రసాదిస్తాడో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం దృష్టాంతమే నిదర్శమని కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం తనయుణ్ణి (హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం)ను దైవ మార్గంలో సమర్పించడానికి మానసికంగా సిద్ధమైన మరుక్షణం నుండి ఆయనకు ఒక్కొక్క ఆచరణకు ఒక ప్రత్యేకత సంచరించుకున్నదని ప్రళయం వరకు ఒక్కో ఆచరణ సజీవంగా ఉంటుందని ఈదుల్ జుహా పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణకు గుర్తు చేస్తూ మనకు ఆదర్శంగా నిలిచి వుంటాయని, దైవ మార్గంలో ధన, ప్రాణాల త్యాగానికి సిద్ధం చేయడానికి ప్రతి ఏటా వస్తూ ఎన్నో వరాలను మోసుకొస్తున్నదని కాబట్టి ఇబ్రహీం అలైహిస్సలాం చేసిన మహోన్నత సాంప్రదాయాన్ని ముగ్ధుడైన దైవం దాని పండుగ వేడుకలో ఒక భాగం చేశాడు అదే ఖుర్బాని. ఖుర్బానీ చేసిన జంతు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం నిరుపేదలకు, ఒక భాగం బంధు మిత్రులకు, ఒక భాగం ఇంటి కోసం వాడుకోవాలి. కాబట్టి మనం పండుగ పరమార్థాన్ని గ్రహించినట్లయితే ఆ మహనీయుల స్ఫూర్తితో మనలో కూడా ఎన్నో సుగుణాలు జనించే అవకాశం వున్నదని నౌమాన్ హాష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సమీర్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, కార్యదర్శి జమాల్ అష్రాఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు: ఇమ్రాన్ హుస్సేన్, ఇర్ఫాన్, సర్వర్, తాజ్, ఆజం, అజ్మత్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల్ ఇంచార్జ్‌గా జావిడి రాజారెడ్డి నియామకం



**మల్లాపూర్, మే 28 (నినాదం) :** జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బిరం రాజేష్ ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండల యువజన కాంగ్రెస్ తాత్కాలిక ఇంచార్జ్‌గా జావిడి రాజారెడ్డి ని గురువారం నియమించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్, నియోజకవర్గ కమిటీ ఇంచార్జ్ అమ్ముల రాహుల్, సాయిబాజ్ మోసిన్, రాజారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు చేరవేయడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని, గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువత ముందుకు వచ్చి గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోరడం జరిగింది.

## బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు డిప్యూటీ మేయర్ శుభాకాంక్షలు

### -కరీంనగర్ భగత్‌నగర్‌లో ముస్లిం ప్రతినిధులతో మర్యాద పూర్వక భేటీ



**కరీంనగర్, మే28(నినాదం):** కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావును, బక్రీద్ పండుగ సందర్భంగా భగత్‌నగర్‌కు చెందిన ముస్లిం సోదరులు మంగళవారం ఆయన శిబిర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యాదగిరి సునీల్‌రావు కరీంనగర్ నగరంలోని ముస్లిం సోదర, సోదరీ మణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం. 42వ డివిజన్ పరిధిలోని చైతన్య యూత్ క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంజూరైన చీరలను మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు. ఈ సందర్భంగా ఆయన తన చేతుల మీదుగా మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్.పి లు, సి.ఓ లు, పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### వృద్ధాశ్రమాల్లో అన్నప్రసాద వితరణ

### ఎన్టీఆర్ సేవలను స్మరించినతెలుగుదేశం పార్లమెంటరీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, మే 28 (నినాదం):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థా పక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, విశ్వవిఖ్యాత నటసా ర్వభౌముడు నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీరంగంలో అనేక విభిన్న పాత్రలతో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్, ప్రజాసేవ కోసం విలాసవంతమైన జీవితాన్ని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. పేదల సంక్షేమం కోసం రెండు రూపాయల కిలో బియ్యం, మద్యపాన నిషేధం, వృద్ధాప్య పింఛన్లు, పక్కా గృహాలు, మహిళలకు ఆస్తి హక్కులు వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. అనంతరం హైదరాబాద్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో నివాళులర్పించారు. తరువాత బైపాస్ సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో 200 మంది వృద్ధులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే మార్కెట్ ప్రాంతంలోని వెంకటేశ్వరాలయం వద్ద, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగుల బాలగౌడ్, రొడ్డ శ్రీనివాస్, సందబోయిన రాజేశం, రొడ్డ శ్రీధర్, ఎర్రవెల్లి రవీందర్ పాల్గొన్నారు.

## జువ్వాడి చొక్కారావుకు కాంగ్రెస్ ఘన నివాళి

### -తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం నేతల ప్రశంస



**కరీంనగర్, మే 28(నినాదం):** మాజీ ఎంపీ, మాజీ మంత్రి, తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ స్వర్గీయ జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. మొదట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తదితరులు చొక్కారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న చొక్కారావు సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొని విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ జువ్వాడి చొక్కారావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నిరాడంబర నాయకుడని కొనియాడారు. ఎంపీగా ఉన్న సమయంలో సాధారణ ప్రజల మాదిరిగా ప్రయాణిస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఆయన రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మడుపు మోహన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, వంగల విద్యాసాగర్, కుంభాల రాజ్‌కుమార్, మాదాసు శ్రీనివాస్, గడప శ్రీనివాస్, పెంట శేఖర్, శ్రీరాముల రమేష్, మార్క రాజు, ఖలీల్, కూన దామోదర్, సిరిపురం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'నిర్మల్ పోలీస్ మీ పోలీస్' : ప్రశాంతంగా బక్రీద్



**నిర్మల్ ప్రతినిధి, భైంసా: మే 28 (నినాదం ):** జిల్లాలోని నిర్మల్, భైంసా పట్టణాలలో బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ స్వయంగా ప్రార్థనా స్థలాలను సందర్శిస్తూ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. నిర్మల్ పట్టణంలో ప్రార్థనలు ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ చిన్నారులని, ముస్లిం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారితో ఆప్యాయంగా మాట్లాడి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ( అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, సాయి కుమార్, రవీందర్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, సమ్మయ్య, అజయ్, కిరణ్ ఆర్.ఐ లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్ ఎస్ఐ లు, ఆర్.ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కోదాడ, మే 28(నినాదం):** అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, యస్వీ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గద్దె రఘ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో కొల్లు సుబ్బారావు, గద్దె మురళి, గద్దె రామారావు, హనుమంతు, లక్ష్మీనరసింహరావు, బొర్ర నవీన్, మేళ్లచెర్వు చిన్నబిక్షం, రేవూరి శ్రీనివాసరావు, గద్దె శివరావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**కోదాడ,మే 27(నినాదం):** మాజీ ముఖ్యమంత్రి,నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను స్మరించుకున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**పెబ్బేరు, మే 28 (నినాదం):** బీఆర్ఎస్ పార్టీని వీడి యాపర్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన మద్దిలేటి, మొగులాల్లి కుటుంబాలకు చెందిన దాదాపు 30 మంది నాయకులు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా చైర్మన్ శివసేన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు అన్ని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని పొందుతూ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది అన్నారు. పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే పార్టీ కండువా ధరించడం మాత్రమే కాకుండా గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ముందు ఉండాలి అన్ని సూచించారు. కార్యకర్తల సమన్వయంతో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ రాజకుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్స్ నెలాఖరులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**నల్గొండ ప్రతినిధి, మే 28(నినాదం):** మిర్యాలగూడ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ అన్నారు. గురువారం ఆయన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ గుమస్తాల కాలనీలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు.అనంతరం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై కలెక్టర్, ఎమ్మెల్యేలు సమీక్ష నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 2 న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నందున సీసీ రోడ్లు, వాటర్ ట్యాంకులు, తాగునీటి ట్యాపులు, విద్యుత్ సౌకర్యాలు, కిటికీలకు గ్లాసులు, బాత్రూములు, ట్రాన్స్‌ఫార్మర్, స్ట్రీట్ లైట్లు తదితర అన్ని పనులను పూర్తి చేసి అప్పగించాలని, ఈ నెల 30వ తేదీలోగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు.పార్కులు, వాటర్ ప్లాంట్లు, గదుల శుభ్రత, సానిటేషన్, మరుగుదొడ్లు, మొక్కల నాటడం, మిషన్ భగీరథ నీటి సరఫరా, ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీలు, పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని చెప్పారు.ప్రతి ఇంటికి నీటి ట్యాపులు, ఎలక్ట్రికల్ లైన్లు, పంప్ హౌస్‌లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అలాగే గుంతల రోడ్ల మరమ్మతులు మూడు రోజుల్లో పూర్తి చేయాలని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి లైన్లు పూర్తిచేయాలని, తాగునీటి ట్యాంకులను పూర్తిగా శుభ్రం చేయించాలని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు కరెంట్, ఫ్యాన్లు, బోర్డుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు వారి వెంట జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ డిఇ శ్రీనివాస్, పంచాయతీ డి ఈ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామకృష్ణ ఉన్నారు.

# రైతు సమస్యలపై పట్టింపు కరువు

### బీజేపీది రైతు గోస యాత్ర కాదు.. పార్టీ ప్రచార యాత్ర

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**భూపాలపల్లి, మే 28 : (నినాదం):** రైతు సమస్యలను గాలికి వదిలేసి-గాలిలో సంచరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. రైతు గోస యాత్ర కాదు-బీజేపీ పార్టీ ప్రచార యాత్ర. పంట వ్యర్థాలను కాల్చకూడదని విజ్ఞప్తి చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమాగం ఉంది. ప్రభుత్వ వైఫల్యాల మధ్య రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి కాక, ఎగుమతి అయిన ధాన్యం దిగుమతి రైతులు అరిగోస పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గాలిలో తిరుగుతున్నాడు. ముఖ్యమంత్రి స్వయాన ఆయన నియోజకవర్గం లో కూడా రైతులు రోడ్డు ఎక్కి నిరసన తెలిపే అద్వాన పరిస్థితి ఏర్పడింది అంటే ఒక్కసారి ప్రజలు ఆలోచించాలి. రెండు మూడు రోజులో వర్షాలు పడే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహారిస్తుంది. వర్షాలు పడి ధాన్యం తడిచే పరిస్థితి ఏర్పడితే తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

**రైతు గోస యాత్ర కాదు- బిజెపి ప్రచార యాత్ర**

రైతు గోస - బీజేపీ భరోసా యాత్ర అని మొదలు పెట్టిన రాష్ట్ర బిజెపి నాయకత్వం మరీ వాళ్ళు రైతుల గోస చూడటానికి వచ్చినట్టు లేదు,బీజేపీ ప్రచారానికి వచ్చినట్టు హంగు ఆర్భాటాలు చేస్తున్నది. ఇకనైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తో వ్యవహారించాలని సూచించారు. అలాగే దయచేసి మీ మక్క పంటలు, వరి కోసిన తరువాత మీ పంట పొలాలు కాలపెట్టడం వల్ల పర్యావరణం తో పాటు మీ ప్రాణాల మీదకు వస్తుంది కాబట్టి పంట పొలాలను దగ్ధం చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిది.

**మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి**

అధికారులు ఈ వేసవి కాలంలో ఇప్పటికే కొన్ని గ్రామాలల్లో మంచినీటి సమస్యలు తలేతున్నాయి కాబట్టి వాటిని పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏదైన అత్యవసర పరిస్థితిలో తప్ప బయట తిరగొద్దని, ముఖ్యంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శిలాఫలకాలను ధ్వంసం చేసి శునకానందం పొందుతున్నారని, మీరు పాటించే సంప్రదాయాన్ని మీ తరువాత వచ్చే వాళ్ళు కూడా పాటిస్తారని హెచ్చరించారు.

## ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు



**భూపాలపల్లి, మే 28 (నినాదం):** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా కేంద్ర, ఘనపూర్ మండలం లో ఈద్గాహ్‌లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. షాదీ ఖానాలు, ఈద్గాహ్‌ల అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ముస్లిం సోదర సోదరీమణులను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### ఎస్సై జయన్న



**అమరచింత, మే 28, (నినాదం):** సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు ఎస్సై జయన్న ప్రజలను హెచ్చరిం చారు. గురువారం ఆయన ఖానాపురం స్టేజి వద్ద ప్రజలకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. సెల్ఫోన్ ఉపయోగించే ప్రతి ఒక్కరూ అపరిచితులు పంపే వాట్సాప్ లను ఓపెన్ చేసి ఓటీపీ నెంబర్లను అపరిచితులకు అపరాదన్నారు. బ్యాంకు వాళ్ళు ఎవరు కూడా ఓటీపీ అడగరని ఇది ప్రజలు గుర్తించుకోవాలన్నారు. అనేక రకాల మోసాలు జరుగుతున్నాయని అప్రమత్తంగా లేకపోతే మన ఖాతా మొత్తం ఖాళీ అవుతుందన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**అమరచింత, మే 28 (నినాదం):** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 103వ జయంతి వేడుకలను గురువారం ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది అశోక్ రావు ఎన్.బి.కె మక్తల్ యోజకవర్గ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్టిడి శ్రీనివాసులు తిరుపతయ్య గౌడ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు జూరాల తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తిరుపతయ్య గౌడ్, ఎస్టిడి శ్రీనివాసులు, పట్టణ మాజీ సర్పంచ్ కట్టెల మండి రాములు, కోట్ల వెంకటేష్. గాలి పంపు శ్రీనివాసులు, జూరాల బాబన్న , ఎం నర్సింలు గౌడ్, మేస్త్రి వెంకటన్న, సప్లయర్స్ లక్ష్మణ్, పుట్నాల రమేష్, బాలకృష్ణపూర్ ఉపసర్పంచ్ సురేందర్, రమేష్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ రామకృష్ణ, తుంపల్లి రాములు. కొండాపురం కురుమూర్తి, జూరాల రవికుమార్, కటిక తులసి రామ్, వడ్ల వేణుగోపాల్, పిన్నించర్ల కథలన్నా, విశ్వ కుమార్, కురుమూర్తి, కోట్ల వెంకటేష్, ఎల్ఐసి రమేష్ శివ యాదవ్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప సామాజిక సేవ






### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, మే 28 (నినాదం) :** పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో భుజాల సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ (సాట్స్) చైర్మన్‌గా శివసేన రెడ్డి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, కలిసి గురువారం ప్రారంభించారు.సమాజానికి సేవ చేయడం ధనవంతులకే పరిమితం కాదని, మనసుంటే ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తమ స్వగ్రామాన్ని గుర్తుంచుకుని తల్లిదండ్రుల పేరుతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఖగేందర్ రెడ్డి, హేమసుందర్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచే వారందరికీ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. మంగంపల్లి గ్రామంలో సర్పంచిగా ఉన్నప్పటి నుంచి పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నానని, ఎంపీపీగా ఉన్న సమయంలో నిరుపేద కుటుంబాలకు "మేఘన అభయహస్తం" ద్వారా సహాయం చేశామని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా విద్యార్థులు, ఆసుపత్రులు, పేదలకు తన వంతు సహకారం అందిస్తున్నానని చెప్పారు. సమాజంలో ప్రతి మనిషి తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని పేదల కోసం, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఖర్చు చేయడం గొప్ప విషయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఇతరులకు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ, మానవుని ఇంద్రియాలలో కళ్ళు అత్యంత ప్రధానమైనవని, సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్న నానుడి దానికి నిదర్శనమని అన్నారు. కంటి వెలుగు బాగుంటేనే మనిషి తన జీవిత లక్ష్యాలను సాధించగలడని పేర్కొన్నారు. భుజాల సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ సొసైటీ, శంకర్ నేత్రాలయం చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం పేద ప్రజలకు వరంలాంటిదని ఆయన అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో నాణ్యమైన వైద్య సేవలు ఎంతో ముఖ్యమని తెలిపారు. తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పేదలకు వైద్య సేవలు అందించడం గొప్ప సామాజిక సేవ అని వనపర్తి ఎస్పీ సునీత రెడ్డి అన్నారు. సమాజంలో మానవత్వం నిలవాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయాలని సూచించారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదుకోవడం మన సంస్కృతి అని, అవసరంలో ఉన్న పేదలకు వైద్య సహాయం అందించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు వెలుగులు నింపవచ్చని తెలిపారు. కంటి వెలుగు మనిషి జీవితానికి ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ పుట్ట నాగేష్, ఉపసర్పంచ్ బొల్లి రాజు, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని దించుకోవడంలో

## ప్రభుత్వానికి సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి




**వనపర్తి ప్రతినిధి, మే 28 (నినాదం) :** జిల్లాలోని రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని దించుకోవడంలో ప్రభుత్వానికి సహకరించి, సమన్వయంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వరి ధాన్యం నిల్వ కోసం అదనపు స్థలాల అంశంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు వచ్చిన నేపథ్యంలో వరి ధాన్యం నిల్వ కోసం అదనపు స్థలం అవసరం ఏర్పడుతోందని తెలిపారు. కాబట్టి జిల్లాలోని రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని దించుకోవడంలో ప్రభుత్వానికి సహకరించి, అన్లోడ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మిల్లర్ల వారీగా గోదాములలో ఖాళీ స్థలాలపై చర్చించిన కలెక్టర్ అదనంగా వారికి ధాన్యం బస్తాల కేటాయింపుపై సూచనలు చేసి వేగంగా దింపుకోవాలని ఆదేశించారు. నిల్వ కోసం అందుకు తగ్గ అద్దె చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై ఆంజనేయులు, మిల్లర్లు ఇతర అధికారులు ఉన్నారు.

### బాధిత కుటుంబాలకు

## పుట్ట మధు పరామర్శ



**కాటారం, మే 28(నినాదం):** మండలంలోని ధర్మసాగర్ గ్రామంలో జంగం శ్రావణ్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మరియు విలాసాగర్ గ్రామంలో పప్పుల లింగయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మరియు దామెరకుంట గ్రామంలో అడ్డూరి మల్లేష్, పెంట బాపు, అనపర్తి రాజయ్య, మల్లక్క, బాదే వీరస్వామి లు ఇటీవల మరణించగ వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# త్యాగానికి.. విశ్వాసానికి ప్రతీక బక్రీద్

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నలగొండ ప్రతినిధి, మే 28 (నినాదం):** త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలో మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గా లోముస్లింల ప్రార్థన అనంతరం వారిని కలిసి బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం, విశ్వాసం, మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత, సహనం, పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని మంత్రి అన్నారు.బక్రీద్ పవిత్ర పండుగ అని,బక్రీద్ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం రాష్ట్ర ప్రత్యేకత అని, ఆ స్ఫూర్తి మరింత బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించామని, విద్య మరియు ఉపాధి రంగాలలో అవకాశాలు అందించామని తెలిపారు. ముస్లింల కోసం పట్టణ ప్రాంతాల్లో షాదీఖానాల నిర్మాణం చేపడతామని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో కూడా అవకాశాలు కల్పించామని తెలిపారు. నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా ఎలాంటి మత ఘర్షణలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో జీవిస్తున్నారని అన్నారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని, ప్రజా ప్రభుత్వం అందరికీ సంక్షేమాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ త్యాగం మరియు సేవా మార్గాన్ని గుర్తు చేసే పండుగ బక్రీద్ అని అన్నారు. ముస్లిం ల కు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్. వై .అశోక్ రెడ్డి ,ఏఎస్పీ రమేష్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**పెబ్బేరు, మే 28 (నినాదం):** త్యాగానికి ప్రతీకగా భావించే పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని పెబ్బేరు పట్టణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే సంప్రదాయ దుస్తుల్లో పెద్ద సంఖ్యలో ముస్లింలు స్థానిక జామే మస్జీద్‌కు చేరుకుని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దైవ ప్రవచనాలు, తక్బీర్ నినాదాల మధ్య భారీ ఊరేగింపుగా ఈద్గా మైదానానికి చేరుకున్నారు. ఈద్గా వద్ద మౌలానా ఇబ్రహీం ఆధ్వర్యంలో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బక్రీద్ పర్వదిన విశిష్టతను వివరిస్తూ, ఖుర్బానీ అంటే త్యాగం, సేవాభావం, పరస్పర ప్రేమకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, ఐక్యత పెంపొందించాలని సూచించారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఖబరస్తాన్‌కు వెళ్లి తమ కుటుంబ పెద్దల సమాధుల వద్ద ప్రత్యేక దువాలు చేసి ఆత్మశాంతి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ ఛైర్మన్ శివసేనారెడ్డి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, సౌభ్రాతృత్వానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా పట్టణంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను పర్యవేక్షించారు.

## త్యాగానికి, దైవభక్తికి ప్రతీక బక్రీద్..

### యువత మానవతా విలువలను అలవర్చుకోవాలి

### మౌలానా అబ్దుల్ ఖాద్రి సాహెబ్



**కోదాడ,మే 28(నినాదం):** బక్రీద్ పండుగ త్యాగానికి, దైవభక్తికి ప్రతీక అని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదీర్ సాహెబ్ పేర్కొన్నారు. గురువారం కోదాడ సాలార్జంగ్ పేట లోని ఈద్గా లో బక్రీద్ పర్వ దినం సందర్భంగా సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు.ప్రవక్త ఇబ్రహీం అల్లాహ్ ఆజ్ఞకు లోబడి తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడిన సంఘటనను స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్‌ను జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగ ద్వారా సహనం, సేవాభావం, సోదరభావం పెంపొందుతాయని అన్నారు. బక్రీద్ సందర్భంగా ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థనలు చేస్తారని చెప్పారు. . బలి మాంసాన్ని పేదలు, అనాథలు, బంధుమిత్రులతో పంచుకోవడం ద్వారా సమానత్వ భావన పెరుగుతుందని పేర్కొన్నారు. యువత మానవతా విలువలను అలవర్చుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలతో పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ప్రార్థనల అనంతరం ఒకరి కోకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపు కన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 9 వ వార్డ్ కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, నాయకులు షేక్ నయీమ్, శమ్మీ,రహీం, ముస్తఫా,సాదిక్ తో పాటు అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు అమలు చేయాలని
# మున్సిపల్ కమిషనర్‌కు వినతి

### అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

### సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు



**మంథని మే 28( నినాదం):** మంథని పట్టణానికి చెందిన వొల్లాల నవ్య చేపట్టిన అక్రమ నిర్మాణాలపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ మేడగోని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఒల్లాల నవ్య నిర్మించిన భవనానికి సంబంధించిన అక్రమ నిర్మాణాలపై 2022లో తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ నెం. 41697/2022 దాఖలైందని తెలిపారు. ఈ కేసులో 16-11-2022న హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం హైకోర్టు ఆదేశాల అమలుపై రిట్ పిటిషన్ నెం. 7254/2025లో కూడా 06-08-2025న మరోసారి ఉత్తర్వులు వెలువడినప్పటికీ, వాటిని గౌరవించ కుండా అక్రమ నిర్మాణాలను తిరిగి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా భవనంలో సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపట్టారని, రెండో అంతస్తుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై ఇప్పటివరకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోలేదని తెలిపారు. అధికారులు తాత్కాలికంగా కొంత భాగాన్ని తొలగించినప్పటికీ, తిరిగి మరమ్మతులు చేసి షాపులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించిన మేడగోని శ్రీనివాస్, వెంటనే కోర్టు తీర్పు మేరకు అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మళ్లీ హైకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా, భవనం ముందు భాగంలో హైవే రోడ్డుకు ఆనుకొని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, కరెంట్ పోల్స్ ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్థంభాలను వెంటనే తొలగించి వేరే ప్రాంతానికి మార్చాలని సంబంధిత అధికారులను కోరారు.

### ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర

# ఆర్గనైజేషన్ సెక్రటరీగా నీరటి శంకర్

### కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి : శంకర్



**సుల్తానాబాద్, మే 28 (నినాదం);** ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా నీరటి శంకర్ ను నియ మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కార్మిక ఉద్య మ ప్రయాణంలో ఒక అత్యంత భారతదేశంలోని ప్రముఖ కార్మిక సంఘ సంస్థ అయిన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రా ష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీగా నన్ను నియమిం చడం నాకు ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాని అన్నా రు. ఈ సందర్భంగా తెలం గాణ రాష్ట్ర గను లు కార్మిక శాఖ మంత్రివర్యులు, ప్రజా నాయకుడు గడ్డం వివేక్ వెంకటస్వామిచేతుల మీదుగానియా మక పత్రాన్ని అందుకోవడం నా జీవితంలో చిర స్మరణీయమైన ఘట్టంగా నిలిచిపోతుందని సం తోషం వ్యక్తం చేశారు. వారి ఆశీస్సులు, మార్గ ద ర్శకత్వం, నాపై ఉంచిన నమ్మకం నాకు మరింత బాధ్యతను పెంచాయి. కార్మికుల హక్కుల పరిర క్షణ, వారి సంక్షేమం కోసం మరింత అంకితభావం తో పనిచేస్తానని అన్నారు.అలాగే ఈ నియామకం సాధించడంలో నాకు అండగా నిలిచి, ప్రోత్సహిం చి, సహకరించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పె ద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు లకు నా ప్ర త్యేక ధన్యవాదాలు. వారి ప్రోత్సాహం, ఆశీస్సులు నాకు ఉండాలని, అదేవిధంగా జాతీయ అధ్యక్షు లు సంజీవరెడ్డి, ఐ ఎన్ టి యు సి నేషనల్ సెక్రటరీ శ్రీ బాబర్ సలీం పాషా, సెక్రటరీ జనరల్ జన ప్రసా ద్ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హ క్కుల సాధన కోసం, ఐఎన్టీ యూసీ సంస్థ బలోపే తం కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

# తెలుగు జాతి ఖ్యాతి కోసం అవతరించిన యుగపురుషుడు ఎన్టీఆర్

### ఘనంగా 103వ జయంతి వేడుకలు

### ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు





**పెద్దపల్లి రూరల్ మే 28(నినాదం):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం చౌరస్తాలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ అభిమాన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజన్న ఆహ్వానం మేరకు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలవేసి ఘనం గా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సి.హెచ్. చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,తెలుగు ప్రజ ల ఆరాధ్య దైవం,తెలుగు సినీ కళా ముద్దుబిడ్డ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షు లు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్య మంత్రి ఎన్టీఆర్ సినీ, కళారంగం, రాజకీయ ప్రస్థానంలో తనదైన అద్భుతమైన శైలిని ప్రదర్శించి తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అంతేకాకుండా బడు గు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం, నా తెలుగింటి ఆడబిడ్డలు,నా తెలుగు జాతి ప్రజలందరూ సుఖ సంతో షాలతో ఉండాలనే ఉద్దేశంతో ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించి 09 నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రతి పేదవాడికి కూడు గూడు గుడ్డ కల్పించడానికి అన్న నందమూరి తారక రామారావు రూ,2 లకే కిలో బియ్యం,కార్మికులకు కర్షకు లకు ముఖ్యంగా మహిళా సోదరీ మణులకు ఎన్నో సంక్షేమ పథకాల అందించి తెలుగు వాడి గొప్పతనం ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు యుగ పురుషుడు నందమూరి తారక రామారావు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి పేదవాడికి పక్కా ఇల్లులు మహిళా రిజర్వేషన్స్ ఆస్తిలో సమాన హక్కు రైతులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్టీఆర్ వీరాభిమాని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ మీద అన్న అభిమా నంతో ఈరోజు హైదరాబాద్ నడిబొడ్డున అమీర్ పేట మైత్రివనంలో రామారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా వారికి పెద్దపల్లి జిల్లా అభిమానులు, ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానున్నారు. అంతే కాకుండా. తమ్ముడు,ఎన్టీఆర్ అభిమాన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజు ప్రతీ ఏటా అభిమానులు అందర్నీ ఒకతాటిపైకి తీసుకువచ్చి ఎన్టీఆర్ జయంతి,వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాన న్నారు. మరొకసారి ఎన్టీఆర్ 103 వ జయంతి ఉత్సవ శుభాకాంక్షలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేస్తూ,ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకై కృషి చేయాలన్నారు. అనంతరం అధ్యక్షులు ఉప్పు రాజన్న, ఎమ్మెల్యే సీనియర్ అభిమానులను శాలువాతో ఘనంగా సత్కరించి అభిమానుల సమక్షం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకో వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద పల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, మహిళా సోదరీమణులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎన్టీఆర్ అభిమానులు మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలి



**మంథని మే 28 (నినాదం):** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కింద షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ 1950 క్లాస్ 3లోని మతపరమైన నిబంధనలు పూర్తిగా చట్టవిరుద్ధమైనవని, వీటిని వెంటనే తొలగించి దళిత క్రైస్తవు లకు ఎస్సీ హోదా కల్పించాలని మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాంపల్లి దాస్ డిమాండ్ చేశారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను చర్చిలో దళిత క్రైస్తవులు హక్కుల సాధన కోసం మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం మారినం త మాత్రాన ఎస్సీ హోదాను రద్దు చేయడం న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమన్నారు. మతం మారినంత మాత్రాన వారిని ఎస్సీ జాబితా నుంచి తొలగించడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే కాక రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఎస్సీలు ఏమతం ఆచరించినా వారికి ఎస్సీ హోదా కోల్పోకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 17, 21, 25 ప్రకారం అందరికీ సమాన హక్కులు లభించేలా షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ 1950లోని మతప రమైన ఆంక్షలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని ఓసీ, బీసీ, ఎస్టీలకు ఏవిధమైన సమాన హక్కులు ఉన్నాయో ఎస్సీలకు కూడా అవే హక్కులు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కలువల సామేల్, ప్రధాన కార్యదర్శి రెవరెండ్ సిరిపురం అబ్రహం, కోశాధికారి రెవరెండ్ మంథని మార్క్, పాస్టర్లు దూడ మహేష్ , అజ్మీరా దయరాజు, కన్నూరి కృపావరం, ఎలీషా తో పాటు పాస్టర్ల సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### బిజెపి నేతల ఆరోపణ అవాస్తవం

### డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్



**మంథని మే 28 (నినాదం):** రాష్ట్రంలోని రైతులందరి సంక్షేమ మే లక్ష్యంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పెద్దపల్లి డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ గురువారం ఒక ప్రకట నలో స్పష్టం చేశారు. రైతు భరోసా పర్యటన భాగంగా మంథనిలో పర్యటించిన బిజెపి నాయకులు తమ నేత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన ఆరోపణలు తీవ్రం గా ఖండించారు. రాజకీయంగా తమ ఉనికిని చాటు కోవడం కోసం బిజెపి నాయకులు చేసిన ఆరోపాలు అవాస్తవమన్నారు. మంథని నియోజ కవర్గం తో పాటు రాష్ట్రంలోని రైతులందరికీ సంక్షేమం కోసం సీఎం రేవం త్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నార న్నారు. వారి కోసం ఎరువు లు, విత్తనాలు, సాగు నీరు అందుబాటులో ఉంచుతూ ఆదుకుంటున్నారన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించడంతో పాటు అదనంగా మరో 500 బోనస్ చెల్లిస్తూ రైతులను ఆదుకుంటున్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో కురిసే అకాల వర్షాలతో తడిసిన రంగు మారిన ధాన్యాన్ని సైతం తమ ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి ఆదుకుంటామని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఐటీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు ప్రకటించిన విషయం బిజెపి నాయకులకు తెలియకపోవడం విచారకర మన్నారు. రైతులకు అందుబాటులో గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించిందన్నారు.

# పేదల సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్



**మంచిర్యాల, మే 28 (నినాదం):** మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను పెద్దపెల్లి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తలారి రాజు, కుంచె భూపతి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ లో ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ బస్టాండ్ లోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. పేద ప్రజల సంక్షేమం, తెలుగు జాతి గౌరవం కోసం ఎన్‌టీఆర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం ప్రతి సంవత్సరం కమ్మ సంఘం గౌరవ అధ్యక్షులు కారసాల ప్రసాద రావు,అధ్యక్షులు పోలినేని వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి మండల తాతారావు,కోశాధికారి గంగినేని జనార్ధన్ రావు, శంకర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లే అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు కాల్వ ఐలయ్య,సామ రఘుపతి,బోనగిరి పెంటయ్య,పోశం,29 వ డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్ పాల్గొన్నారు.

### ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్



**పెద్దపల్లి రూరల్ మే 28(నినాదం):** బక్రీద్ పండుగ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఈద్గా వద్ద ప్రార్థనలు ముగించుకొని బయటికి వస్తున్న ముస్లిం సోదరులకు,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అలాయ్ భళాయ్ చేస్తూ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,త్యాగానికి,దైవ భక్తికి ప్రతీక అయిన బక్రీద్ ఈద్,ఉల్,అజ్హా పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సోదరభావం,పరస్పర గౌరవం పెంపొందించే పండుగలలో బక్రీద్ ఒక ముఖ్యమైన పండుగ అని అన్నారు. అల్లా యొక్క ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని,పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మత సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్,బీ.ఆర్.ఎస్, నాయకులు మోబిన్,సరేష్,నూగిళ్ల వీరేశం,మహమ్మద్ ఖాదర్,అతిక్, షరీఫ్,ముస్లిం మత పెద్దలు,బీ.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రజకుల ఆత్మగౌరవంపై ఎమ్మెల్యే పేరుతో దాడి

### స్వార్థ కులరాజకీయ ప్రయత్నాలు మానుకోవాలి

### మన రజకసంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్




**పెద్దపల్లి రూరల్,మే 28(నినాదం):** జిల్లా కేంద్రంలో రజకుల భూమి వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును కీర్తిస్తూ విజ్జన్ననగర్ బోర్డును ఏర్పాటు చేయడం యావత్ రజక సమాజాన్నీ అవమానించడమేనని మన రజకసంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్ అన్నారు. తెలంగాణ పోరాట యోధురాలు,వీర వనిత చిట్యాల ఐలమ్మ పేరు పెట్టాల్సింది పోయి,రాజకీయ నాయకుల పేర్లతో బోర్డులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, కొందరు చోటమోటా నేతలు తమ స్వలాభాల కోసం రజక కులాన్ని మంటగలిపే విధంగా దృశ్చర్యాలకు పాల్పడుతున్నారని రమేష్ మండిపడ్డారు. ఎమ్మెల్యే మెప్పుకోసం కాంగ్రెస్ ముసుగులో ఉన్న రజకసం ఘం నాయకుడు,తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రజక జాతిని వాడుకోవడం సిగ్గుచేటని బొడ్డుపల్లి రమేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భజన చేయాలనుకుంటే ఇతర మార్గాలను ఎన్నుకోవచ్చునని,కానీ రజకజాతి పేరును వాడుకునే హక్కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రజకులకు 100 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని,దోబీ ఘాట్ నిర్మిస్తామని గొప్పలు చెప్పిన ఎమ్మెల్యే, అధికారంలోకి వచ్చాక రజకులను పట్టించుకున్న దాఖలాలు లేవని రమేష్ ఆరోపించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి,ఇప్పుడు రజకుల భూమిపై బోర్డులు వేస్తూ రాజకీయ డ్రామాలు చేయడం మానుకోవాలని ఆగ్రహించారు. పెద్ద పల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి రజక సంఘం నిర్వహించే బోనాల జాతరలకు వెండి కిరీటాలు,ఆభరణాలు సమర్పించడం ద్వారా ఆయన సంఘం పట్ల తన భక్తిని,గౌరవాన్ని చాటు కున్నారని,పేద రజకులకు పుస్తె-మట్టెలు అందించ డం, బియ్యం,రవాణా సౌకర్యాలు కల్పించడం వంటివి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మపై గౌర వంతో, ఆమె విగ్రహ ఏర్పాటు చేశారని, విగ్రహా న్ని ప్రతిష్టిం చేందుకు సుముఖంగా ఉన్నట్లు చెప్పారు.

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉప సర్పంచ్ నిరంజన్ రెడ్డి



**పెద్దపల్లి రూరల్ మే 28(నినాదం):** ఓదెల మండలంలోని మడక గ్రామ ఉప సర్పంచ్ నిరంజన్ రెడ్డి నిన్న సుల్తానాబాద్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈరోజు మడక గ్రామానికి వెళ్లి వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన దాసరి మనోహర్ రెడ్డి. నిరంజన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద ఘటన ఎంతో బాధాకరమని పేర్కొంటూ,నిరంజన్ రెడ్డి కుటుంబానికి బీ.ఆర్.ఎస్ పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన యువ నాయకుడిని కోల్పోవడం మడక గ్రామానికి తీరని లోటని ఆయన అన్నారు. నిరంజన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం పొందాలని ఆకాంక్షించారు. వారి వెంట ఓదెల మండల బీ.ఆర్.ఎస్,అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్,ఓదెల సర్పంచ్ డా. సతీష్,ఇంద్ర రెడ్డి,గొర్ల కుమార్,బీ.ఆర్.ఎస్ నాయకులు ఉన్నారు.

# ముస్లిం సోదర సోదరిమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు

### -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్,మే 28(నినాదం):** పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట సమీపంలో గల చందపల్లి ఈద్గా వద్ద బక్రీద్ పండుగను పురస్కరించుకొని,గురువారం రోజున అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొని పెద్దపల్లి జిల్లా ముస్లిం సోదర సోదరిమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి ఎమ్మెమెల్యే చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు ముస్లిం మత పెద్దలు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌లో అన్నదాతల అరిగోస

### నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్ర ధ్వజం

### నెల రోజులుగా మార్కెట్లోనే పడిగాపులు కాస్తున్నా కాని కాంటాలు కాలేదు

### రైతాంగాన్ని ఆదుకోకుంటే బీఆర్.ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం



**పెద్దపల్లి రూరల్ మే 28(నినాదం):** ఆరుగాలం కష్టపడి పంట పండించిన అన్నదాతలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అడుగడు గునా అన్యాయమే జరుగుతోందని, పెద్దపల్లి నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌ను సందర్శించి, అక్కడ మొక్కజొన్న, వరి ధాన్యం కుప్పల వద్ద నెల రోజులుగా పడిగాపులు కాస్తున్న రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మాజీ దాసరి మనోహర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, మార్కెట్ యార్డ్ దుస్థితి పై, ప్రభుత్వంపై, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలన్నరగా మార్కెట్లోనే ధాన్యం కుప్పలు ఉన్నాయని,రైతు పరిస్థితి అగమ్యాగోచరంగా ఉందన్నారు. రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి నెలకు పైగా అవుతున్న, ఇప్పటివరకు కేవలం 50 శాతం మాత్రమే తూకాలు వేశారని,మిగతా 50 శాతం మార్కెట్లోనే మూలుగుతోందని మండిపడ్డారు. అకాల వర్షానికి మొక్కజొన్నలు తడిసిపోయి వాసన వస్తున్నాయని, వరి ధాన్యం కుప్ప కింద తడిసి మొలకెత్తే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్ముకోవడానికి వచ్చిన రైతులు ఇంతలా ఇబ్బంది పడుతుంటే ఈ ప్రభుత్వానికి కళ్ళు కనబడటం లేదా అని దాసరి ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యంతో బార్దాన్,సుతిలి కూడా రైతే కొనుక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో రైతుకు సాగు సమయంలో యూరియా, మందు బస్తాలు ఇవ్వలేదు,పెట్టుబడి సహాయం రైతుబంధు అందించడంలోనూ పూర్తిగా విఫలమైంది. తీరా పంట చేతికొచ్చాక బార్దాన్ సంచులు రైతే కొనుక్కోవాలని, సుతిలి రైతే తెచ్చుకోవాలని,బస్తాలు కూడా రైతే నింపుకునే పరిస్థితి రావడం జరిగిందని,రోజుల తరబడి కాంటా కాకుండా రైతు కొనుగోలు కేంద్రాల వద్ద ఉండడం అత్యంత దారుణమన్నారు. మీ చేతగాని తనంతో రైతుల కాంటాలు రోజుల తరబడి ఆలస్యం చేస్తూ రైతులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మిల్లర్ల తరుగు పేరిట దోపిడీ చేస్తున్న వారిపై తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదని విమర్శిం చారు. మార్కెట్లో చిరిగిన బస్తాలు ఇచ్చి,ఒక్కో బస్తాలో 35 నుండి 39 కిలోలు మాత్రమే తూకం వేస్తూ మిల్లర్లు దయాదాక్షిణ్యాలపై రైతులను వదిలేశారని ధ్వజమెత్తారు. నిబంధనల ప్రకారం ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు తూకం వేయాల్సి ఉండగా, కొన్నిచోట్ల 41 కిలోల 600 గ్రాములు తూకం వేస్తూ,తరుగు పేరిట మళ్లీ కిలో కు పైగా అదనంగా గుంజుకుంటూ క్వింటాలుకు 5 నుండి 6 కిలోల వరకు రైతుకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లు తమ ట్రక్ షీట్లలో కూడా మార్పులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. మార్కెట్ యార్డ్ కు వచ్చిన మొక్కజొన్న,వరి ధాన్యాన్ని ఎలాంటి కాలయాపన చేయకుండా వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలనీ, అకాల వర్షానికి తడిసి న, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే పూర్తి స్థాయిలో కొను గోలు చేసి రైతును ఆదుకోవాలన్నారు.

### తాడిచెట్టు పైనుంచి పడి

# గీత కార్మికుడి మృతి



**సుల్తానాబాద్, మే 28 (నినాదం);** తాడిచెట్టు నుండి పడి కల్లు గీత కార్మికుడు వీర గోని బక్కయ్య మృతి చెందిన సంఘటన సుల్తానాబాద్ మండలం కాట్న పల్లి గ్రామంలో జరిగింది. గురువారం ఉదయం కల్లు తీసే పని నిమిత్తం తాడి చెట్టు ఎక్కుతున్న క్రమంలో పైనుంచి జారి కింద పడడంతో తీవ్ర గాయాల య్యాయి. స్థానికుల తో గమనించి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శరీరం లోని పలు ప్రాంతాల్లో తీవ్రగా యాలు కావడంతో 108 అంబులెన్స్ ద్వారా కరీం నగర్ కు తరలించారు. ఆస్పత్రిలో పరీక్షించిన వై ద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. మృతునికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కే సు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ ఓగుల పూజ , గీత కార్మిక సంఘం అధ్యక్షులు పోన్నం పోచమల్లు ప్రభుత్వా న్ని కోరారు.

# బావిలో పడి 12 ఏళ్ల బాలుడు మృతి

### -చిన్నాపూర్‌లో విషాదం



**బుగ్గారం, మే 28( నినాదం ):** బుగ్గారం మండలం చిన్నపూర్ గ్రామంలో విషాదం చోటుచేసు కుంది. గొర్రెలు కాసే 12 ఏళ్ల బాలుడు ఓర్స్ శివకుమార్ బావిలో పడి మృతిచెందాడు. బహిర్భూమికి వెళ్లి వస్తుండగా కాళ్లు,చేతులు కడుక్కునేందుకు గ్రామ శివారులోని బావి వద్దకు వెళ్లిన శివకుమార్ ప్రమాదవ శాత్తు బావిలో జారిపడి మృతి చెందా డని పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి ఓర్స్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు బుగ్గారం ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టంశీ నిర్వహించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బహిరంగ బావుల చుట్టూ రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మధిరను రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**రోడ్లు–సబ్‌స్టేషన్లతో మధిర అభివృద్ధి వేగం**

**సోలార్ ప్లాంట్లతో మహిళా సంఘాలకు శక్తి**

**మధిరలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క**

**ఖమ్మం ప్రతినిధి మే 28 (నినాదం)**



మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గురువారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌లతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గోసవీడు గ్రామంలో రూ.2.80 కోట్లతో గోసవీడు–రామక్రిష్ణాపురం బీటీ రోడ్డు, రూ.35 లక్షలతో ఎస్సీ కాలనీ అంతర్గత సీసీ రోడ్లు, రూ.2 కోట్లతో రామన్నపాలెం–కట్లేరు చెరువు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇనగాలి గ్రామంలో రూ.6.75 కోట్లతో ఇనగాలి–సైదెల్లిపురం రహదారి, రూ.3.75 కోట్లతో ఇనగాలి–సిద్దినేని గూడెం బీటీ రోడ్డు, రూ.31 లక్షలతో ఎస్సీ కాలనీ సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ములుగుమాడు గ్రామంలో రూ.1.29 కోట్లతో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు, రూ.3.75 కోట్లతో ములుగుమాడు–నాగవరప్పాడు రహదారి, రూ.3.50 కోట్లతో ములుగుమాడు–సైదెల్లిపురం రహదారి, రూ.63 లక్షలతో ఎస్సీ కాలనీ సీసీ రోడ్ల నిర్మాణాలను ప్రారంభించారు.తక్కెలపాడు గ్రామంలో రూ.4.50 కోట్లతో తక్కెలపాడు–మధిర ఆర్అండ్‌బీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, రూ.69 లక్షలతో ఎస్సీ కాలనీ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.పెద్ద గోపవరం గ్రామంలో 132/33 కేవీ ఎర్రుపాలెం సబ్‌స్టేషన్, జమలాపురం గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణాలకు డిప్యూటీ సీఎం శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు నిధుల కొరత లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారులతో పాటు మారుమూల గ్రామాల అనుసంధానానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తి పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికీ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తోందని భట్టి పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో రైతులు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారా యణ, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 4లోగా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలి

**గన్నీ సంచుల కొరత లేదు**

**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి గోదాములకు తరలిస్తున్నాం**

**మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హనుమకొండ: 28 మే, (నినాదం):**

ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జూన్ 4వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించిన ధాన్యం కొనుగోలు అంశంపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫైనాన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, హన్మకొండ, వరంగల్, ములుగు, జనగామ జిల్లాల కలెక్టర్లు చాహాట్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, బొర్డే హేమంత్ సహదేవ్ రావు, సందీప్ కుమార్ ఝా, డిసిపి ధార కవిత కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలపై మంత్రులకు వివరించారు.




మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ఉమ్మడి జిల్లాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులతో కలిసి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో గన్నీ సంచుల కొరత లేదని స్పష్టం చేసిన మంత్రి, ఈ యాసంగి సీజన్‌కు అవసరమైన 24 కోట్ల గన్నీ సంచులను కొనుగోలు కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాలకు అదనపు గన్నీ సంచులను వెంటనే పంపిస్తున్నామని పేర్కొన్నారు.వాతావరణ శాఖ జూన్ 4వ తేదీ తర్వాత వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించిన నేపథ్యంలో, జూన్ 3వ తేదీలోగా ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. కొనుగోలు, రవాణా, నిల్వ, రైతులకు చెల్లింపుల ప్రక్రియను సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇసుక రవాణాకు వినియోగిస్తున్న లారీలను తాత్కాలికంగా ధాన్యం రవాణాకు మళ్లించాలని సూచించారు. అవసరమైతే లారీలు, డీసీఎంలను రిక్విజిషన్ చేసి ధాన్యం, మొక్కజొన్న తరలింపునకు వినియోగించాలని ఎస్పీలు, ఆర్టీఏ అధికారులకు సూచించారు.జిల్లాల వారీగా గోదాములలో నిల్వ స్థలాల కేటాయింపుపై పరస్పర సమన్వయం చేసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను ఆదేశించారు. జనగామ జిల్లాకు యాదాద్రి జిల్లాలో, వరంగల్ జిల్లాకు భూపాలపల్లి జిల్లాలో నిల్వ స్థలాలు కేటాయించాలని సూచించారు. అవసరమైతే ప్రైవేట్ గోదాములను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్లకు తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని, రైతులకు ఇబ్బంది కలిగించేలా తాలు, తరుగు పేరుతో కోతలు విధించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో యాసంగి సీజన్‌కు సంబంధించి 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మరో 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8.5 లక్షల మంది రైతులకు రూ.10,500 కోట్ల చెల్లింపులు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా చేయకపోయినా రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించే రైస్ మిల్లర్లకు అదనపు బాయిల్డ్ రైస్ టార్గెట్ల కేటాయింపు చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఆర్డీవోలు, సివిల్ సప్లై అధికారులు, రవాణా, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. రైతులు పండించిన ఒక్క గింజ కూడా మిగలకుండా కొనుగోలు చేసే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని ఆదేశించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసే రైస్ మిల్లర్లపై తహసీల్దార్లు, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాల మధ్య గోదాముల కేటాయింపుల విషయంలో కలెక్టర్లు, పౌర సరఫరాల కమిషనర్ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తరలింపు వేగవంతం

**అదనపు లారీలు, ట్రాక్టర్లతో తడిసిన ధాన్యాన్ని పారా బాయిల్డ్ మిల్లులకు తరలింపు: జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్, మే 28 (నినాదం ):**

యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గురువారం తెలిపారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు 3000 వేల బ్యాగులు, 120 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ధాన్యం తరలింపుపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. తడిసిన ధాన్యం రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అత్యవసరంగా పారా బైయిల్డ్ మిల్లులకు తరలింపు చర్యలు చేపట్టామన్నారు. నిన్న ఒక్క రోజే సుమారు 120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించారు. ఎక్కడైతే వర్షపు నీటితో తడిసిన ధాన్యాన్ని సంచుల్లో నింపి మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పిపిసి సెంటర్ పరిగి మండలం సుల్తాన్ పూర్,గ్రామం, పి పి సి సెంటర్ బాలం పేట్ గ్రామం, దౌల్తాబాద్ మండలం, పి పి సి సెంటర్ మేకవనం పల్లి గ్రామం, మోమిన్ పేట్ మండలం, పిపిసి సెంటర్ ముజాయిద్ పూర్ గ్రామం కుల్క చెర్ల మండలం ల లో నిల్వ చేసిన వరి ధాన్యం వర్షాల కారణంగా పూర్తిగా తడిసిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి పరిశీలించిపారా బాయిల్డ్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి ఎంఎస్పీ చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు, ఎంఎస్పీ చెల్లింపుల ప్రక్రియలను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.



# హమ్మయ్య.. రహదారిపై ఇసుక తొలగించారు

**నినాదం కథనానికి స్పందన**



**మంచిర్యాల, మే 28 (నినాదం):**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని తీగల్ పహాడ్ ఏరియాలో జాతీయ రహదారి ఇసుక మేట వేసింది. దీంతో వాహనాదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ఈనెల 28న నినాదంలో ఇసుక మేట.. ప్రమాదాల బాట అనే కథనం ప్రచురితమైంది. వెంటనే 30వ డివిజన్ కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్ స్పందించి జేసీబీ తో జాతీయ రహదారిపై ఉన్న ఇసుకను తొలగించారు. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే స్పందించి ఇసుకను తొలగించిన కార్పొరేటర్ కు వాహనదారులు అభినందనలు తెలిపారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

**కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు**

**కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిరంతర పెట్రోలింగ్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 28 (నినాదం)**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు,జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ పవిత్ర పండుగను ప్రజలందరూ శాంతి,సామరస్య వాతావరణంలో,ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.పండుగ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈద్గాకు ప్రార్థనల నిమిత్తం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ,శాంతిభద్రతలు,మరియు పార్కింగ్ వసతులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు.కామారెడ్డి జిల్లాలోని అన్ని ఈద్గాలు మరియు మసీదులలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు అత్యంత ప్రశాంత వాతావరణంలో,విజయవంతంగా ముగిశాయని ఎస్పీ తెలిపారు. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు.జిల్లాలోని ముఖ్య ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు,నిరంతర పెట్రోలింగ్ (గస్తీ) కొనసాగించామని ఎస్పీ వివరించారు. ప్రజలు ఒకరికొకరు సహకరించుకుంటూ, సోదరభావంతో శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ,జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు.

NINADAM CINEMA

# చిన్న నిర్మాతలను పట్టించుకోవడం లేదు

**నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు**

టాలీవుడ్‌లో ఇటీవల నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య కొనసాగుతున్న 'పర్సంటేజ్ విధానం' వివాదం పెద్ద చర్చగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు స్టార్ నిర్మాతలు కలిసి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాజమండ్రిలో



కలవడం ఇండస్ట్రీలో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ భేటీపై ఇప్పుడు నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం హాట్ టాపికగామారింది. ఇటీవల మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ, ఫైన్ స్క్రీన్స్ సాహు గారపాటి, వృద్ధి సినిమాస్ వెంకట్ సతీశ్ కిలారు, ఎస్ఎల్వీ సినిమాస్ చెరుకూరి సుధాకర్ తదితర ప్రముఖ నిర్మాతలు పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. అయితే ఈ భేటీలో చిన్న, మీడియం రేంజ్ నిర్మాతలకు ప్రాతినిధ్యం లభించలేదని నిర్మాత ధీరజ్ మొగిలినేని అభిప్రాయపడ్డారు. ఆయన ఈ విషయంపై స్పందించారు.'మాకు కూడా చాలా సమస్యలు ఉన్నాయి. రూ.100 కోట్లకు పైగా బడ్జెట్‌తో సినిమాలు తీసే పెద్ద నిర్మాతల సమస్యలు వేరు. చిన్న, మీడియం రేంజ్ సినిమాలు నిర్మించే నిర్మాతల సమస్యలు మరోలా ఉంటాయి. పవన్ కళ్యాణ్ గారిని కలిసేందుకు వెళ్లినప్పుడు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు' అంటూ ధీరజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు.



# సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా

**మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్**

24 ఏళ్ల వయసులో పెద్ద కుమార్తె రెనీని దత్తత తీసుకున్నప్పుడు ఎదుర్కొన్న విమర్శలను, ఇబ్బందులను బాలీవుడ్ నటి, మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ తాజాగా గుర్తుచేసుకుంది. ఒక సింగిల్ మదర్‌గా తల్లి కావాలనే తన నిర్ణయం వల్ల కెరీర్ ముగిసిపోతుందని అందరూ భావించారని, చివరికి తన మేనేజర్ కూడా తనను వదిలేసి వెళ్లిపోయాడని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుస్మితా సేన్ మాట్లాడుతూ.. 'నేను రెనీని దత్తత తీసుకున్నప్పుడు నా మేనేజర్ నన్ను వదిలి పారిపోయాడు. 'నీకు కెరీర్ పట్ల సీరియస్ నెస్ లేదు.. 24 ఏళ్లకే తల్లి అయిన వ్యక్తికి నేను మేనేజర్‌గా ఉండలేను' అని చెప్పాడు. అంతేకాదు, ఇకపై నాకు హీరోయిన్‌గా అవకాశాలు రావని, కేవలం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానే మిగిలిపోతానని చాలామంది హెచ్చరించారు అని సుస్మితా చెప్పుకొచ్చింది. అయితే తనకు పరిశ్రమ నుంచి ఎలాంటి మద్దతు లభించనప్పటికీ, మాతృత్వమే తనను మరింత బలోపేతం చేసిందని సుస్మితా చెప్పారు. కూతురు వచ్చిన తర్వాతే నా కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ సినిమాలు ఇచ్చాను. రెనీని దత్తత తీసుకున్న తర్వాత 'ఆంఖే', 'మై హూ నా', 'మైనే ప్యార్ క్యూ కియా' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించాను. ఇటీవలి కాలంలో 'ఆర్య' వెబ్ సిరీస్, 'తాలి' బయోపికలతో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా తన నటనతో అలరించాను అంటూ సుస్మితా చెప్పుకొచ్చింది. ఇక సుస్మితా సేన్ జీవితంలో మాతృత్వానికి ఎప్పుడూ మొదటి స్థానమే ఉంటుంది. 2010లో ఆమె 'అలీషా' అనే మరో అమ్మాయిని కూడా దత్తత తీసుకున్నారు. వీరిద్దరితో కలిసి తనదైన ఒక అందమైన ప్రపంచాన్ని నిర్మించుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. సుస్మితా పెద్ద కుమార్తె రెనీ కూడా ప్రస్తుతం యాక్టింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. భయం లేకుండా, ఒదిగి ఉండటాన్ని తన తల్లి నుంచే నేర్చుకున్నానని రెనీ పలు సందర్భాల్లో చెప్పారు. 1994లో మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన సుస్మితా సేన్, ఆ తర్వాత తన వ్యక్తిగత నిర్ణయాలపై వచ్చిన విమర్శలను ఏమాత్రం లెక్కచేయకుండా, అనుకున్నది సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.



# నెట్‌ఫ్లిక్స్‌లోకి ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన లేటెస్ట్ హీస్ట్ థ్రిల్లర్ మూవీ 'కర' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలైనప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయింది. మంచి అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం పెద్దగా ప్రభావం చూపించలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ నెట్‌ఫ్లిక్స్ లో డిజిటల్ స్ట్రీమింగ్ జరుపుకుంటుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. అలాగే ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో కూడా స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో ఈ సినిమాను వీక్షించే అవకాశం దక్కింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787